అనుదినం.. జనస్వరం
నిజామాబాద్-కామారెడ్డి
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



12 పేజీలు
మంగళవారం 18 జులై 2023

వ్యవసాయంలో విప్లవం

- మూడేండ్లలో 3 లక్షల ఎకరాలకు పెరిగిన సాగు
- రబీలోనూ రికార్డ్ స్థాయిలో వరి దిగుమతి
- గతంలో పంటలు ఎండి పశువులకు మేత
- శ్రీరాంసాగర్‌లోకి కాళేశ్వరం భూములు
- కాలం కాటేసినా పంటలకు సాగునీరు



నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాలో సాగు రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగంలో చేపడుతున్న చర్యలతో గుణాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కాళేశ్వరం జలాలు శ్రీరాంసాగర్‌లోకి చేరడంతో జిల్లాలో కాలం కాకపోయినా పంటలకు ధీమా లభించింది. ఈ యేడాది నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితు ల్లోనూ ముప్కాల్ పంప్ హౌజ్ నుంచి కాళేశ్వరం జలాలు ఎత్తిపో స్తున్న విషయం తెలిసిందే. కాలువల ద్వారా పంటలకు సాగునీరు చేరుతోంది. ఇక జిల్లాలో సాగు విస్తీర్ణం కూడా భారీగా పెరిగింది. 2016 సంవత్సరంతో పోల్చితే 2023 వరకు రబీ సాగులో ఏకంగా 2,98,070 ఎకరాల సాగు విస్తీర్ణం పెరగగా.. అదే ఖరీఫ్ సీజన్లో సాగు పరిశీలిస్తే 1,90,180 ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెరిగింది. మిగతా 2లో..

నవతెలంగాణ

వ్యవసాయంలో విప్లవం

-మొదటిపేజీ తరువాయి

గతంలో రబీ సీజన్లో రైతులకు పంట చేతికి వచ్చే వరకు నమ్మకం ఉండేది కాదు. వరి సాగు చివరి దశకు వచ్చిన తరువాత భూగర్భ జలాలు అడుగంటి వరి పొలాల్లోకి పశువులను మేతకు తోలిన ఘటనలు కోకొల్లలు. కానీ ప్రభుత్వం మిషన్ కాకతీయతో చెరువులు పునరుద్ధరించడం, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కాలువల నుంచి నీటిని నిజాంసాగర్ అటు నుంచి శ్రీరామ సాగర్‌కు జలాలను తరలించడంలో జిల్లాలో భూగర్భజలాలు పెద్దఎత్తున పునరుద్ధరించాయి. ఫలితంగా రబీలోనూ 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయ్యింది. వ్యవసాయానికి సాగు నీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించింది. ఇప్పటికే నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన, ఉపకాలువల ఆధునీకరణలకు రూ.954.77 కోట్లు మంజూరు చేయగా.. ఇప్పటి వరకు రూ. 413.15 కోట్లు ఖర్చు చేసింది. పైగా మిషన్ కాకతీయ ద్వారా జిల్లాలో 1270 చెరువులను పునరుద్ధరించాలని నిర్ణయించగా.. 751 చెరువుల పునరుద్ధరణ వంద శాతం పూర్తి చేసింది. మరో 90 చెరువుల మరమ్మతు పనులు పురోగతిలో ఉన్నాయి. ఈ చర్యల ఫలితంగా జిల్లాలో సాగునీటి లభ్యత పెరిగింది



శ్రీరాంసాగర్‌లోకి కాళేశ్వరం జలాలు..

బాల్కొండ నియోజకవర్గంలోని ముప్కాల్ పంపు హౌజ్ నుండి ఎస్సారెస్పీ జలాశయంలోకి వరద కాలువ ద్వారా కాళేశ్వరం జలాలను ఎత్తిపోసిన మహాఘట్టం ఇటీవల ప్రారంభమయ్యింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 255.9 మిల్లీమీటర్ల వర్షపాతానికి గాను కేవలం 186.2 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదయ్యింది. దీంతో ఖరీఫ్ సాగుపై రైతాంగం ఆందోళన పెట్టుకుంది. కానీ ప్రస్తుతం ముప్కాల్ పంప్‌హౌజ్ నుంచి నీటిని ఎత్తిపోస్తున్నారు. గురువారం వరకు ముప్కాల్ పంప్‌హౌజ్ నుంచి 1.189 టీఎంసీల నీరు శ్రీరాంసాగర్‌లో చేరింది. ప్రాజెక్టు నుంచి అలీసాగర్, గుత్ప ఎత్తిపోతలకు ఔట్‌ఫ్లో కొనసాగుతోంది. సుమారు 300 కిలోమీటర్ల నుంచి నీరు ఎదురెక్కి శ్రీరాంసాగర్‌లోకి వచ్చి చేరడం విశేషం. ప్రాణహితలో గోదావరి కలిసే ప్రాంతం నుండి ఎస్సారెస్పీ వరకు 8 పంపు హౌజ్‌లు నిర్మించి నీటిని తరలిస్తున్నారు. రోజుకూ 0.5 టీఎంసీల చొప్పున 30 రోజుల పాటు 15 టీఎంసీలు నీటిని శ్రీరాంసాగర్‌లో నింపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తద్వారా ప్రాజెక్టు కాలువల నుంచి సాగుకు నీటి అందించి పంటలు ఎండిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

ఖరీఫ్ సాగుకు సర్వం సిద్ధం..

ఈ సీజన్‌లో ఐదు లక్షలా 13 వేల ఎకరాల్లో పంటలు సాగు అవుతాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. అందులో 4 లక్షలా 17 వేలా 943 ఎకరాల్లో వరి పంట సాగవుతుందని భావిస్తున్నారు. అయితే జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అనుకున్న విధంగా సాగు ముందుకు సాగడం లేదు. రైతులు ఆచితూచి సాగు చేస్తున్నారు. ప్రస్తుతం బోరుబావుల ఆధారంగా సుమారు 60 వేల ఎకరాల వరకు వరి సాగు చేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సాగు పెరిగే అవకాశముంది.

మునగసాగుకు డిమాండ్

- వంటల్లో ప్రత్యేక స్థానం
- మార్కెట్‌లో అధిక డిమాండ్

నవతెలంగాణ-ఏర్గట్ల

దక్షిణ భారత దేశంలో పేరుపొందిన బహు వార్షిక కూరగా యల్లో మునగ ఒకటి. పెరటి తోటల్లో పెంచబడే ఈ పంట ప్రస్తుతం వాణిజ్య పంటగా ఎదుగుతుంది. ప్రస్తుతం మార్కెట్లో అధిక డిమాండ్ కలిగిన కూరగాయ పంటలలో మునగది ప్రత్యేక స్థానం. మునగ సాగు చేపడితే మంచి లాభాలు గడించి వచ్చునని ఉధ్యావన అధికారులు పేర్కొం టున్నారు. 20 డిగ్రీల నుండి 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతాలు ఈ పంటకు అనుకూలం. 40 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటే పూత రాలిపోతుంది. మంచు, అధికచలిని ఈ పంట తట్టుకోలేదు.

నేలలు.. విత్తే సమయం

మునగ పంటకు అన్ని రకాల నేలలూ అనుకూలం. అధిక సేంద్రియ పదార్థాలతో కూడిన ఇసుక నేలలు శ్రేష్టం. నేల ఉదజని సూచిక 6.0- 7.5 మధ్య ఉంటే మంచిది. మునగ ఎప్పుడు నాటినా వేసవిలో పూత వస్తుంది. కాబట్టి ఆగస్టు, సెప్టెంబర్‌లో గింజలను పాలిథిన్ సంచుల్లో గానీ, నేరుగా పొలంలో గాని విత్తుకోవాలి. ఇందులో దేశవాలీ రకాలు ఎక్కువగా సాగులో ఉన్నాయి. ప్రస్తుతం మన రాష్ట్రంలో జాఫ్నా, పీకేఎమ్-1 రకాలు ఎక్కువగా సాగుబడిలో ఉన్నాయి.

పీకేఎమ్.. మునగ రకం. 4 నుండి 6 మీటర్ల ఎత్తు వరకు పెరిగి, విత్తిన 160 రోజుల నుండి 170 రోజులలో పూతకు వస్తుంది. కాయ పొడవు 65 నుండి 70 సెంటీమీటర్లు, కాయ బరువు 150 గ్రాములుగా ఉంటుంది. ఒక మొక్కకు 33 కిలోలు లేదా 200 నుండి 225 కాయలు కాస్తాయి.

జాఫ్నా రకం మొక్క.. : బహువార్షిక రకం. కాయ పొడవు 60 నుండి 90 సెంటీమీటర్ల మెత్తని గుజ్జు కలిగి రుచికరంగా ఉంటుంది. రెండో సంవత్సరం కాపుకు వస్తుంది. దిగుబడి మొదటి రెండు సంవత్సరాలు సంవత్సరానికి 80 నుండి 90 కాయలు, నాలుగవ సంవత్సరం నుండి 500 నుంచి 600 కాయలు ఒక చెట్టుకు వస్తాయి.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

- కొత్తగా పట్టాపాస్‌బుక్ పొందిన వారికి ఆగస్టు 5 వరకు గడువు
- పోడు పట్టాదారులూ అర్హులే
- మండల వ్యవసాయాధికారుల సూచన



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇటీవల కాలంలో కొత్తగా పట్టాపాస్ పుస్తకాలు పొందిన వారు రైతుబీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ఇటీవల పోడు పట్టాలు పొందిన వారితో కొత్తగా భూములు కొని పట్టాపాస్ పుస్తకాలు వచ్చిన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంటున్నారు.

డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండలాల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు కొత్తగా పాస్ బుక్స్ పొంది ఇప్పటి వరకు రైతుబీమా చేయించుకోని 18-59 సంవత్సరాల వయసు గల రైతులు వెంటనే ఆయా క్లస్టర్ల ఎఈఓ లకు రైతు బీమా దరఖాస్తులు అందజేయాలని డిచ్ పల్లి, ఇందల్ వాయి మండలాల వ్యవసాయ శాఖ అధికారులు రాంబాబు, ప్రవీణ్‌కుమార్ ఆదివారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన పోడు పట్టాదారులు కూడా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు దరఖాస్తు చేసుకోడానికి ఆగస్టు 5వ తేదీ చివరి తేదీ అని 2023-06-19వ తేదీలోగా పట్టాపాస్ పుస్తకాలు పొందిన వారు అర్హులని తెలిపారు.

రైతులు పట్టాదార్ పాసుబుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్, అప్లికేషన్ ఫారం తీసుకుని క్లస్టర్ల ఎఈఓలను కలిసి రైతు బీమాకు ఎన్‌రోల్ చేయించుకోవాలని సూచించారు. రైతు బీమా ఏడాదికి ఒకసారే ఉంటుందని ఈ అవకాశాన్ని రైతు బీమా లేని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, గతంలో రైతు బీమా చేయించుకున్న రైతులు మరోసారి చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

రైతుల కోసమే..

- సూరంపూడి బీమ రాజు
- వ్యవసాయ పనిముట్ల తయారీలో ఆదర్శం



నవతెలంగాణ-బోధన్‌టౌన్

పంట పండించి ప్రజల కడుపు నింపే రైతన్నకు సహాయం చేయాలనే ఆలోచన ఏ ఒక్కరికీ కలగదు. కానీ.. రైతు కుటుంబంలో పుట్టిన సూరంపూడి బీమరాజుకు మాత్రం రైతులకు సహాయం చేయాలనే ఆలోచన వచ్చింది. అదే తడావుగా అతను ఇనుప మెటీరియల్‌ను ఉపయోగించి వ్యవసాయాన్ని సులభతరం చేసే, తక్కువ ఖర్చుతో కూడిన వ్యవసాయ పనిముట్లు, పరికరాలను తయారు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

బోధన్ పట్టణంలో ఆచన్‌పల్లి ఆచార్య మోడల్ స్కూల్ ఎదురుగా సూరంపూడి బీమా రాజు 2007లో శ్రీ విజయసాయి ఇంజనీరింగ్ వర్క్ వ్యవసాయ పనిముట్లు స్థాపించారు. బ్లేడ్, కల్టివేటర్, మినీ ఫ్లో, వాటర్ ట్యాంకర్, మిల్లర్స్, గ్రాస్‌కట్టర్, సీడ్ డీలర్స్, డాక్టర్ ట్రాలీని ఒక రోజులోనే చేసి తయారు చేసి ఇవ్వగలరు. రైతులకు సహాయం చేసేలా కొన్ని పనిముట్లను తయారు చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఏదో ఒక కొత్త పరికరాలు తయారు చేస్తూనే ఉన్నారు. శ్రీ విజయసాయి ఇంజనీరింగ్ వర్క్ వ్యవసాయ ట్రాక్టర్ పనిముట్ల కోసం నవీపేట్, ఎడపల్లి, రెంజల్, కోటగిరి, పోతంగల్, రుద్రూర్, చందూర్, మెన్రా, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి ఈయన దగ్గరికి ట్రాక్టర్ యజమానులు, రైతులు వస్తుంటారు.

వ్యవసాయ కుటుంబంలో పుట్టిన సూరంపూడి బీమారాజు వరి సాగు చేస్తూ పడుతున్న తండ్రి కష్టాన్ని చూసి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి, ఆ ఇబ్బందులను అధిగమించటం కోసం కొన్ని వ్యవసాయ పనిముట్లు తయారు చేశారు. మల్టీ పర్పస్ అగ్రికల్చర్ టూల్‌ను 17 ఏళ్ళ క్రితం తయారు చేశాడు. అలాగే విత్తనాలు విత్తిన నాటి నుంచి పంటను కోసే వరకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తాను అర్థం చేసుకుని రైతులకు ఉపయోగపడేలా, మల్టీ పర్పస్ అగ్రికల్చర్ టూల్‌ను తయారు చేశారు. పొలాల్లో పనిచేయడానికి ఎలాంటి సహాయం పొందలేకపోతున్న తన తండ్రితో సహా చాలా మంది రైతులు ఉన్నారని గుర్తించిన సూరంపూడి బీమ రాజు వారి పనిని సులభతరం చేయడానికి, ఒక రోజులో ట్రాక్టర్ ట్రాలీని తయారు చేస్తారు. ఆర్డర్ ఇచ్చిన వెంటనే దమ్ము చక్రాలు, కల్టివేటర్, రోటవేటర్ లెవెలింగ్ బ్లేడ్ తదితర పనిముట్లను తయారు చేస్తారు.



వ్యవసాయ పనిముట్ల తయారీ కోసం ముందుగా కాగితంపై డిజైన్‌ను గీసుకున్న తరువాత కొలతలను పరిమాణంలో రాసుకొని వ్యవసాయ పనిముట్లు తయారీకి సిద్ధమవుతారు. తక్కువ ఖర్చు పనిముట్లను తయారు చేసి ఇవ్వగలమని సూరంపూడి బీమరాజు చెబుతున్నారు. ఇనుప కడ్డీలను ఉపయోగించి తయారు చేసే ట్రాలీ సాధనాన్ని వరి, ఇసుక, మొరం, కాంక్రీటు తదితరాలు తరలించేందుకు ఉపయోగపడుతుంది. అలాగే ఇతర పంట ధన్యాం తీసుకురావడానికి ఉపయోగించవచ్చు. లాక్‌డౌన్ సమయంలో సూరంపూడి బీమరాజు వరి పంటలలో కలుపు మొక్కలను తొలగించగల పోర్టబుల్ కలుపు తీసే సాధనం తయారు చేశాడు. రైతుల కోసం వ్యవసాయ పనిముట్లు తయారు చేస్తున్న శ్రీ విజయ సాయి ఇంజనీరింగ్ వర్క్ సూరంపూడి భీమరాజుకు ఇద్దరు కుమారులు.





ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లతో జీవనోపాధి

- ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను వినియోగించుకోవాలి
- కార్తికేయ ఇండస్ట్రీస్ యజమాని నాయుడు సత్యం



కార్తికేయ ఇండస్ట్రీస్ యజమాని నాయుడు సత్యం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లతో జీవనోపాధి పొందవచ్చని, దీనికిగాను ఐకెపి ద్వారా ప్రధానమంత్రి ఫుడ్ మేనేజ్మెంట్ ఇండస్ట్రీ నుండి 35శాతం రాయితీని పొందవచ్చని, ఇలాంటి అవకాశాలను నిరుద్యోగ యువతులు, సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని, పంట పొలాల్లోని వడ్లకు పెరిగే గడ్డిని తొలగించడానికి రైతులు క్రిమిసంహారక మందులను ఎక్కువ మోతాదులో వాడితే పంట నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. గడ్డి కోసే యంత్రాలతోనే ఈ పనులు చేసుకుంటే రైతులకు డబ్బులు మిగలడమే కాకుండా పంటకు నష్టం వాటిల్లే అవకాశమే ఉండదని కార్తికేయ ఇండస్ట్రీస్ యజమాని నాయుడు సత్యం పేర్కొన్నారు. ఇందల్‌వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాయుడు సత్యం నవతెలంగాణకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను రైతులకు, యువకులకు, మహిళలకు ఉపయోగపడే విధంగా వెల్లడించారు. కార్తికేయ ఎంటర్‌ప్రైజెస్ తెలంగాణ ప్రభుత్వం నుండి గుర్తింపు పొందిన డీలర్ అయి ఉండి డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు వద్ద ఫుడ్ ప్రాసెసింగ్, రైతులకు ఉపయోగపడే యంత్రాలు, స్ప్రే పంపులు, గడ్డి కోసే, గడ్డి కొట్టే యంత్రాలు తదితర వాటి వివరాలను తెలిపారు. ప్రధానమంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ మేనేజ్మెంట్ ఇండస్ట్రీ నుండి పిండి మిక్సర్ యూనిట్, పొటాటో పీలర్, చిన్న ఆయిల్ మిల్, రైస్ మిల్, మినీ దాల్‌మిల్, పసుపు మిల్లు, మురుక్కు మేకింగ్, షుగర్కేన్ జ్యూస్ మిషనరీ లతోపాటు అన్ని రకాల ఫుడ్ ప్రాసెసింగ్ మెషినరీ, చిన్న మధ్య తరహా, సూక్ష్మ తరహా పరిశ్రమలను నెలకొల్పడానికి ప్రధానమంత్రి ఫుడ్ మేనేజ్మెంట్ ఇండస్ట్రీ నుండి 25శాతంనుండి 35శాతం వరకు సబ్సిడీతో అందజేయడం జరుగుతుందన్నారు. దీనికి గాను ఇప్పటికే దాదాపు రెండు నుండి మూడు కోట్ల రూపాయల మేర మిషనరీలను, కొటేషన్లను సైతం అందజేయడం జరిగిందన్నారు. వీటిని నెలకొల్పుకొని వారి కుటుంబాల్లో సుఖ సంతోషాలతో ఉన్నారని నిరుద్యోగ యువతీయువకులకు సంఘాల సభ్యులకు ఇదొక మంచి అవకాశం ఉందని, వీటన్నింటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందవచ్చని కార్తికేయ ఎంటర్‌ప్రైజెస్ యజమాని నాయుడు సత్యం కోరారు. ఈ మిషనరీలే కాకుండా రైతులకు ఉపయోగపడే మిషనరీలు, స్ప్రే పంపులు, గడ్డి కోత యంత్రాలతో పాటు ఇతర యంత్రాలు తమవద్ద అందుబాటు ధరల్లోనే, దేశంలోనే పేరు ప్రఖ్యాతులు పొందిన కంపెనీలకు చెందిన యంత్రాలు నాణ్యమైనవి అందుబాటులో ఉన్నాయని నాయుడు సత్యం వివరించారు. పదిమంది చేసే పనిని ఒక మిషన్ ద్వారానే పూర్తి చేసుకోవచ్చని, తొమ్మిది మందికి అయ్యే ఖర్చులు మిగులుతాయని, పనులు సైతం ఆలస్యం కాకుండా తక్కువ సమయంలో ఎక్కువ లబ్ధి రైతులకు చేకూరుతుందన్నారు. ఇదే కాకుండా గత కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులతో రైతులకు ఉపయోగపడే గడ్డి చుట్టే మిషన్లకు 50శాతం సబ్సిడీతో అందజేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని, ఇది ఒక్క కార్తికేయ ఎంటర్‌ప్రైజెస్ కే దక్కుతుందని అన్నారు. దాదాపు 90శాతం మేర చర్చలు సఫలమయ్యాయని త్వరలోనే రైతులకు ప్రభుత్వం తీయని కబురును అందజేసే అవకాశం ఉందని చెప్పారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోనే కాకుండా కార్తికేయ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో రామాయంపేట, కామారెడ్డి, నిర్మల్, జాన్కంపేట్, నందిపేట్‌లలో తమ బ్రాంచీలను నెలకొల్పి రైతులకు ఉపయోగపడే విధంగా మిషనరీలను, స్ప్రే పంపులను (కరెంట్‌తో నడిచే) ఇతర వాటిని అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఇదే కాకుండా ఉత్తర తెలంగాణ జిల్లాలోని ఎన్నో గ్రామపంచాయితీలకు ఫ్యాగింగ్ మిషన్ (దోమలను చంపే మిషన్లు), గడ్డి కోత మిషన్లు, స్ప్రే పంపులు, ఇతరత్రా వాటిని అందజేయడం జరిగిందని అన్నారు. ఇది కరోన సమయంలో ఎంతోమందిని రక్షించడంలో ప్రధాన భూమిక పోషించడం గర్వకారణమని సత్యం పేర్కొన్నారు. రైతులు మోతాదుకు మించి గడ్డి చంపడానికి ఎరువులు క్రిమిసంహారక మందులు వాడొద్దని అన్నారు. కార్తికేయ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో ఉన్న తమ బ్రాంచీలు ఉదయం నుండి రాత్రి వరకు తెరిచి ఉంటాయని అవసరం ఉన్నవారు తమ వద్దకు వచ్చి వివరాలు తెలుసుకొని ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలను పొంది ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాబోవు రోజుల్లో మరింత సేవ చేయడానికి మంచి అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తక్కువ ఖర్చుతో రైతులకు ఎక్కువ లబ్ధి పొందే విధంగా యంత్రాలు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు.



మోతాదుకు మించి ఎరువులు వాడొద్దు

నిజామాబాద్ రూరల్ మండల వ్యవసాయాధికారి జాదవ్ హీరా



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మోతాదుకు మించి రసాయన ఎరువులను వాడొద్దని నిజామాబాద్ రూరల్ మండల వ్యవసాయ అధికారి జాదవ్ హీరా అన్నారు. నవతెలంగాణ తెలుగు దినపత్రిక ఏరువాక ప్రత్యేక సంచిక సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్ మండలంలో 13,450 ఎకరాల వ్యవసాయ భూ విస్తీర్ణం ఉంది. ప్రస్తుతానికి 4800 ఎకరాలు వరి పంట సాగు చేయడం జరిగిందని అన్నారు. అందులో ప్రస్తుతానికి సుమారు 12 ఎకరాల సోయా 10 ఎకరాల కాటన్ వేశారని, అదేవిధంగా 300 ఎకరాలకు జీలుగు విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేయడం జరిగిందని, ప్రభుత్వం రైతులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రైతు బీమా, రైతు బంధు పథకాలను రైతులకు అవగాహన కల్పిస్తూ, పంట సాగు చేసుకునే రైతులకు వారు పండించే వ్యవసాయ క్షేత్రంలో ఉన్న (సాయిల్) మట్టిని పంటకు అందించే నీటిని బట్టి పంటసాగుపై సలహాలు, సూచనలు అందిస్తూ రైతులకు సూచించడం జరుగుతుందని తెలిపారు. 2021 - 22 సంవత్సరంలో రైతు బీమా 34మంది రైతులకు అందించడం జరిగిందని, 2022-23కు గానూ ఒకరికి చెల్లించడం జరిగిందని అన్నారు. రైతులు సన్న రకాలే ఎక్కువగా పంట సాగు చేస్తున్నారని వివరించారు. నాణ్యమైన విత్తనాలనే వేసుకోవాలని సూచించారు. పంటకు మోతాదుకు తగినంతగా ఎరువులను వాడాలని, అంతకు మించి ఎరువులను వాడవద్దని సలహా ఇచ్చారు. పంట సాగు సమయంలో రసాయన ఎరువు అయిన యూరియాను ఎక్కువ మొత్తంలో వాడడంతో పంటకు అగ్గి తెగులు వచ్చే అవకాశాలు ఉంటాయని అన్నారు. జీలుగు, జనుము వంటివి వాడడంతో 30 నుంచి 40 శాతం వరకు యూరియా వాడకం తగ్గుతుందని రైతులకు సూచించారు.

రైతుబీమా చేయించుకోవాలి

- నామినీని మార్చుకునే అవకాశం
- మండల వ్యవసాయ అధికారి దేవిక



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్పల్లి మండలంలోని రైతులు రైతు బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి దేవిక బుధవారం అన్నారు. మండల వ్యవసాయ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇంతకుముందు రైతు బీమా చేసుకోని రైతులందరూ రైతుబీమా చేయించుకోవాలని కోరారు. 18-06-2023 తరువాత పాస్ బుక్కులు వచ్చినవారు 18 నుంచి 59 సంవత్సరాలవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.14-08-64 నుంచి 14-08-2005 వయస్సువారు మాత్రమే అర్హులని అన్నారు. అలాగే ఇదివరకు రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా నామినేని మార్పు కోవాలంటే క్లస్టర్ మండల వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు. కొత్తగా రైతు బీమా చేసుకునేవారికి 05-08-23 చివరి తేదీ అని తెలిపారు. కొత్తగా రైతు బీమా చేయించుకునే రైతులు పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, అప్లికేషన్ ఫారం తీసుకొని తమ తమ మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులను కలిసి రైతు బీమాలో నమోదు చేయించుకోవాలని కోరారు.

లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద మందులు కొనాలి

- సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు చేపూర్ శ్రీధర్



నవతెలంగాణ-ఆర్మూర్

లైసెన్సు పొందిన డీలర్ల దగ్గరనే రైతులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేయాలని పట్టణ సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చేపూర్ శ్రీధర్ తెలిపారు. అన్ని పంటల్లో కలుపు నివారణ మందులు వాడుతున్నారని, వ్యవసాయ అధికారుల సూచనల మేరకే మందులను వాడాలని అన్నారు. ఒక దానికి సూచించిన మందులు ఇంకోదానికి వాడవద్దని తెలిపారు. కలుపు మందులతో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గాలి బాగా వీచినపుడు కలుపు మందులు కొట్టకూడదని చెప్పారు. రైతుల శ్రేయస్సు ధ్యేయంగా అనేక సంవత్సరాల నుండి రైతు కుటుంబాలకు మేలైన నాణ్యమైన విత్తనాలను విక్రయిస్తున్నట్టు తెలిపారు.

విచ్చలవిడిగా పురుగుమందులు వాడొద్దు

- ఏవో తలారి నర్సయ్య



నవతెలంగాణ-వేల్పూర్

మండలంలోని రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచి ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు, సలహాలు చేస్తూ క్షేత్రస్థాయిలో పంటలను పర్యవేక్షిస్తున్నామని వేల్పూర్ మండల వ్యవసాయ అధికారి తలారి నర్సయ్య తెలిపారు. మండలంలో14,500 ఎకరాల్లో వరి, మొక్కజొన్న 3200, సోయాబీన్ 2800, పసుపు 2600 ఎకరాలలో సాగు చేస్తున్నారని చెప్పారు. బాసర 8 కేజీల సోయాబీన్ బస్తా 60 ఎకరాలకు ఉచితంగా రైతులకు ఇచ్చామన్నారు. మొక్కజొన్నలు కత్తెర పురుగు నివారణకు ఇమమెక్టీ బెంజోయేట్ 60 గ్రాములు నారుమడిలో 18 నుండి 21 రోజుల వ్యవధిలో ట్రిజి ఒక కేజీ గుళికలు చల్లుకోవాలన్నారు. ఒక్క ఎకరా నారుమడిలో పిచికారి చేయాలని చెప్పారు. ముఖ్యంగా వరి పంటలో వెదజల్లు పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నాం. పంట పొలాల్లో తెగుళ్ల సమస్యపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు ఎటువంటి ఎరువులను ఎలా వాడాలో సూచనలను చేస్తున్నాం. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు వరి, సోయా పంటలు సాగు కోసం సమాయత్త మవుతుంటే కొంత మంది రైతులు కూరగాయలు సాగు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. పంట పొలాల్లో విచ్చలవిడిగా పురుగుమందులు వాడవద్దు అని తెలిపారు.

పెరుగుతున్న శ్రీరాంసాగర్ నీటిమట్టం

- గోదావరి నుంచి 13,146 క్యూసెక్కుల నీరు
- ముప్కాల్ రివర్స్ పంపింగ్ నుంచి 4350 క్యూసెక్కుల నీరు

నవతెలంగాణ-మెండోర



మహారాష్ట్ర ఎగువ ప్రాంతాల నుండి గోదావరి నది గుండా , వరద కాలువ రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు కొనసాగుతున్నట్లు ఎస్సారెస్పీ ప్రాజెక్టు అధికారులు తెలిపారు. బాబ్లీ ప్రాజెక్టు గేట్లు తెరవడంతో మహారాష్ట్ర ఎగువ ప్రాంతాల నుండి గోదావరి నది గుండా 13146 క్యూసెక్కుల వరద కొనసాగుతుండగా కాళేశ్వరం వరద కాలువ నుండి రివర్స్ పంపింగ్ ద్వారా 4350 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టు లోకి చేరుతుంది. జులై మాసం మొదటి తరీఖు వరకు ప్రాజెక్టులో 20 టీఎంసీల నీరు నిలకడగా ఉండగా ప్రాజెక్టులోకి క్రమంగా వరద నీరు చేరుతుండటంతో 8 టీఎంసీల నీరు పెరిగి ఆదివారం 28.3 టీఎంసీల నీరు నిలకడగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1090 అడుగులు (90.313 టీఎంసీలు) కాగా ప్రాజెక్టు లో 1069.70 అడుగులు 28.305 టీఎంసీల నీరు నిలకడగా ఉందని ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు. ప్రాజెక్టు నుండి 343 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథా అవుతుండగా అలీసాగర్ ఎత్తిపోతలకు 360 , గుత్ప ఎత్తిపోతల కు 270 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా కొరుట్ల జగిత్యాల జిల్లాకు, నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాలకు, ఆర్మూర్ మీదుగా నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలకు మిషన్ భగీరథ ద్వారా 152 క్యూసెక్కుల తాగునీరు విడుదల అవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు.

అనుభవం ఉన్న రైతే గొప్ప శాస్త్రవేత్త

- త్రివేణి అగ్రిటెక్ యజమాని సల్ల నర్సారెడ్డి
- 1010, 1001వరి వేస్తున్నారు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

శాస్త్రవేత్తల కంటే అనుభవం ఉన్న రైతే గొప్ప శాస్త్రవేత్తఅని ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చెందిన సల్ల నర్సారెడ్డి పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు చదువుకుని ఉద్యోగానికి వస్తారు కానీ 20 సంవత్సరాల నుంచి వ్యవసాయం చేస్తున్న రైతు తన అనుభవంతో ప్రాక్టికల్‌గా వ్యవసాయంపై స్టడీ చేస్తూ ఎక్కువ దిగుబడి వచ్చే పంటల వైపు మొగ్గు చూపుతారని అంకాపూర్ త్రివేణి అగ్రిటెక్ యజమాని తెలిపారు. నవ తెలంగాణతో ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలను వెల్లడించారు.



శాస్త్రవేత్తలు చదువుకొని ఉద్యోగంలోకి వస్తారు. కానీ వ్యవసాయం చేయడంలో అనుభవం ఉండదు. క్లాస్ రూమ్‌లో వింటారు. వ్యవసాయం చేయరు. కాబట్టి శాస్త్రవేత్తల కంటే అనుభవమున్న రైతే గొప్పవాడు. వరి ధాన్యాన్ని మొదటగా తూర్పార పట్టి గట్టి విత్తనాన్ని తీసుకొని పురుగు పట్టకుండా చూసుకోవడానికి కెమికల్ కలుపుతూ తగు జాగ్రత్తలు తీసుకుంటారు. రైతులు అనుభవంలో చాలా తెలివైన వారు గనుక తెగుళ్లను తట్టుకునే వెరైటీ పంటను ఎంచుకుంటున్నారు. రైతులను అధికారులు గాని ఇతర వ్యాపారులు గానీ చులకనగా చూసి తక్కువ అంచనా వేయకూడదు. ఉదాహరణకు గతంలో తెల్లహంస, సురేఖ లాంటి వరి ధాన్యాన్ని వాడేవారు.. వాటిని గమనిస్తూ అనుభవంతో వాటిని ఆపివేసి ఇప్పుడు 1010 రకం, 1001 రకాల వరి విత్తనాలను వాడి అధిక దిగుబడిని సాధిస్తున్నారు. రైతులు గతంలో 30, 40 సంవత్సరాల క్రితం ఎకరానికి 50 కిలోల వరి విత్తనాన్ని వాడేవారు. శాస్త్రవేత్తల సలహాలతో వ్యవసాయ అధికారుల సూచనలతో అధికాస్తా ఎకరానికి 30 కిలోల వరి విత్తనాన్ని వాడారు. ప్రస్తుతం ఎకరానికి 10 కిలోల వరి విత్తనాన్ని వాడుతున్నారు. 50 కిలోల వరి విత్తనాన్ని వాడినప్పుడు వరి నాటేటప్పుడు గుత్తులుగా పెట్టేవారు. ప్రస్తుతం 10 కిలోల వరి విత్తనాన్ని వాడిన వరి నాటేటప్పుడు గుత్తులుగా కాకుండా ఒకే కర్ర నాటడంతో అధిక పిలకలు వేసి అధిక దిగుబడి రావడంతో రైతులు 10 కిలోల విత్తనానికి అనుభవంతో అలవాటు పడుతున్నారు.



వరిలో నకిలీ విత్తనాలు ఉండవు. కానీ నాణ్యతలేని విత్తనాలు ఉండవచ్చు. బ్రీడర్ జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల నకిలీ విత్తనాలు తయారు కావచ్చు. బ్రీడర్ నిర్లక్ష్యంవల్ల కంపెనీలో పనిచేసే వర్కర్ల ద్వారా కొంత నిర్లక్ష్యం వల్ల నాణ్యత లేని విత్తనాలు ఉండవచ్చు. హైబ్రిడ్ విత్తనాలు అంటే మగ ఆడది కలిపినప్పుడే హైబ్రీడ్ విత్తనం వస్తుంది. హైబ్రీడ్ విత్తనం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు. రెండురకాల విత్తనాలు క్రాస్ చేసినప్పుడు హైబ్రీడ్ విత్తనం వస్తుంది. హైబ్రీడ్ విత్తనం కిలో వంద నుంచి 150 ఉంటుంది. ఆడవిత్తనం కేవలం కిలో 50 రూపాయలు ఉంటుంది. రైతులు హైబ్రీడ్ విత్తనం వాడాలనా.. లేదా ఆడవిత్తనం వాడాలనా.. ఆడవిత్తనం వాడడం ద్వారా అధిక దిగుబడులు సాధిస్తారు. హైబ్రిడ్ విత్తనం సీడ్ కంపెనీ యజమానులు మాత్రమే వాడడం జరుగుతుంది. సీడ్ కంపెనీ యజమానులకు హైబ్రీడ్ విత్తనం అమ్ముకునే మార్కెట్ సౌకర్యం ఉంది కాబట్టి వారు హైబ్రీడ్ విత్తనాన్ని వాడుతారు.

సీడ్ కంపెనీ యజమాలతో స్నేహం ఉండడంతో వ్యవసాయంపై మక్కువ ఉండి అధిక దిగుబడులు సాధించాలన్న ఆలోచనతో సీడ్ కంపెనీ ఏర్పాటు చేయడం జరిగింది. వరిసీడ్ సీజన్లో తయారు చేస్తూ మార్కెట్లో అమ్మడం జరుగుతుంది. సొంత ప్లాంటింగ్‌ద్వారా ఎర్రజొన్నలు విత్తనాలు సరఫరా చేస్తున్నాను. పది నుంచి 20 గ్రామాలకు నేనిచ్చిన ఎర్ర జొన్నలే వాడుతూ అధిక దిగుబడులను సాధిస్తున్నారు. రైతులు వాతావరణ పరిస్థితులను బట్టి రానున్న యాసంగి పంట అరుతడి వేసుకుంటే అధిక లాభాలు సాధిస్తారు.

విత్తనాల ఎంపికలో జాగ్రత్త అవసరం

- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మోటూరీ దయానంద్ గుప్త

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రైతులు విత్తనాన్ని ఎంచుకునే ముందే జాగ్రత్త తీసుకోవాలని, విత్తనాల నాణ్యతతోనే పంట సాగుకు మేలు జరుగుతుంది తద్వారా వరి పంట తర్ర పోకుండా గింజ గట్టిదనంతో వస్తుందని అన్నారు. మేలైన వంగడ జాతి విత్తనాలు వేయడంతో, మేలు రకమైన పంట వస్తుందని, దీంతో రైతులకు లాభం వస్తుందని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోటూరీ దయానంద్ గుప్త అన్నారు. నవ తెలంగాణ పత్రిక ఏరువాక ప్రత్యేక సంచికకు ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలోనే విత్తనాల నాణ్యత వాటికి ఎటువంటి పురుగులు, చీడపురుగులు రాకుండా, బెరుకు, తర్ర లేకుండా చూసుకోవాలని తెలిపారు. దీనివల్ల విత్తనాలు మొలకెత్తేందుకు సులువుగా ఉంటుందని, దానితో పంట సాగు చేసుకునేందకు సులభతరం అవుతుందని అన్నారు. చీడపురుగుల నుండి కాపాడుకునే నాణ్యతతో ఉంటే పంటకు రోగాలు రాకుండా ఉంటాయని, పంట అధిక దిగుబడి వస్తుందని, రైతు అధిక ఆదాయం రాబట్ట వచ్చు అని అన్నారు. వరి పంట వేసుకునే ముందు వ్యవసాయ శాఖ అధికారులని కలిసి, వారితో మాట్లాడి వారి సలహాల, సూచనల మేరకు విత్తనాలను ఎంపిక చేసుకోవాలని అన్నారు. విత్తనాల నాణ్యతను బట్టి విత్తనాలను కొనుగోలు చేస్తే బాగుంటుందని, విత్తనాల కంపెనీల పేరు ు చూసి మోసపోవద్దని, కంపెనీపేరుతో నాణ్యత ఉండదని, విత్తనాలకే నాణ్యత ఉంటుందని సూచించారు.



భాస్వరం కరిగించే ఎరువులు వాడాలి



- జీవన ఎరువుల వాడకంతో భాస్వరం మొక్కకు అందిస్తుంది
- అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీలేఖ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

భూసార పరీక్షల్లో భాస్వరం అధిక మోతాదులో ఉందని తేలిందని భూసార పరీక్షల కేంద్రం అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీలేఖ తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో భూసార పరీక్షలు నిర్వహిస్తున్న సందర్భంలో పంట పొలాల్లోని నేలలో భాస్వరం శాతం ఎక్కువ మోతాదులో ఉందని అన్నారు. అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వం భాస్వరాన్ని కరిగించేందుకు ఆ నేలలో పండించే వరి, మొక్కజొన్న, సోయా, కందులు, పెసరు, మినుము, మిరప, పత్తి ఇతరత్రా పంటలకు జీవన ఎరువులను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ జీవన ఎరువులను వాడటం వల్ల భూమిలో ఉన్న భాస్వరం కరిగించి ఇప్పటివరకు అందని భాస్వరం మొక్కకు పుష్కలంగా చేరి మొక్క ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. రసాయన ఎరువులు వాడకం ఎక్కువ అయినందున కాంప్లెక్స్ ఎరువులను మళ్ళీ మళ్ళీ వాడి అధిక మొత్తంలో నిల్వలుగా తయారై నిరూపయోగ స్థితిలో, భూమి లో గడ్డలుగా పేరుకుపోతుందని చెప్పారు. ఫాస్ఫరస్ సాల్యుబులైసింగ్ బ్యాక్టీరియా అనే జీవన ఎరువు వాడటం ద్వారా భూమిలో ఉన్న, లభ్యం కానీ (భాస్వరం) రూపంలో ఉన్న భాస్వరంను కరిగించి మొక్కకు అందిస్తుందని వివరించారు. అందువల్ల రైతు సోదరులు గమనించి కాంప్లెక్స్ ఎరువులు తగ్గించి భాస్వరం కరిగించే ఎరువులను వాడి మంచి దిగుబడిని పొందాలని అన్నారు. ఇలా చేయడం ద్వారా పంట దిగుబడి 10 నుండి 20 శాతం పెరుగుతుందని అన్నారు.

సేంద్రియ ఎరువుల వాడకం పంటకు మేలు

- ఏడీఏ జగదీశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



సేంద్రియ ఎరువుల వాడకం పంటకు మేలు అని అర్బన్ ఏడిఏ కే.జగదీశ్వర్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలో ఉన్న వ్యవసాయ భూమిలో ఆధారితంగా ఉన్న 1010 ఎకరాల స్థలం ఉందని, అందులో 878 ఎకరాల్లో పంట సాగు చేస్తున్నారని అన్నారు. నవ తెలంగాణ దినపత్రిక ఏరువాక ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో ఎక్కువ మంది రైతులు వరి పంట సాగు చేస్తారని, వరి పంట పండించేందుకు అనువైన నేలలు, నీరు ఉండడంతో రైతులు వరి పంట సాగుకే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని చెప్పారు. 50 ఎకరాల్లో మామిడితోట ఉందని, మిగతా వ్యవసాయ భూమిలో కూరగాయలు తదితర పంటలు సాగు చేస్తారని అన్నారు. వరి పంట సాగులో సేంద్రియ ఎరువులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, దీంతో రసాయన ఎరువుల వాడకం తగ్గుతుందని సూచించారు. సేంద్రియ ఎరువులకు వాడకంలో పశువుల పేడ, కోళ్ల పేడ, గొర్రెల పేడ, మేకల పేడ వాడడంతో భూసారం పెరుగుతుందని, జీలుగు, జనుము వంటివి పంట పొలాలలో వేసి 40-45 రోజుల తరువాత రోటవేటర్ ద్వారా తొక్కించి వేస్తే 25 శాతం వరకు యూరియా వాడకం తగ్గుతుందని అన్నారు. పిఎస్బీ (ఫాస్ఫరస్ సాల్యూబలైజింగ్ బ్యాక్టీరియా) వాడినట్లయితే పంట పొలంలో ఉన్న భాస్వరం మొక్కలకు సక్రమంగా అందించడం జరుగుతుందని, కాంప్లెక్స్ రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది అని వివరించారు. జీలుగు విత్తనాలపైన ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అన్నారు.




రైతులకు ఉత్తమ సేవలు


- గోవింద్‌పేట్ సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని గోవింద్ పెట్ ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందిస్తున్నామని సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్ తెలిపారు. సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాల రైతులకు మా సొసైటీ ద్వారా ఉత్తమ సేవలు అందిస్తున్నామని రైతుల సౌకర్యార్థం ఎరువులు విత్తనాలు అందిస్తున్నామని రాష్ట్ర మార్క్ ఫైడ్ చైర్మన్ మారా గంగారెడ్డి, ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి సహకారంతో రాబోయే రోజులలో సొసైటీని మరింత అభివృద్ధి పదంలో కొనసాగేలా కృషి చేస్తామని తెలిపారు.


రైతు సోదరులకు ఏరువాక శుభాకాంక్షలు
మా కంపెనీలో నాణ్యమైన విత్తనాలు లభించును.
రైతు సోదరులు ఎల్లప్పుడు నాణ్యమైన ఉత్పత్తులనే వాడండి.. అధిక దిగుబడిని పొందండి..
రైతులకు, మా కస్టమర్లకు ఏరువాక శుభాకాంక్షలు..
ప్రో॥ ఆర్.బాల సతీష్
Cell: 9490149758
9110520703
శ్రీ సాయినాథా సీడ్స్ & ఫెస్టిసైడ్స్
మా వద్ద అన్ని రకాల విత్తనములు మరియు పురుగుల మందులు లభించును
జాన్‌డియర్ డ్రిప్ ఇరిగేషన్
అంబేద్కర్ చౌరాస్తా, బైపాస్ రోడ్, గ్రామం: వేల్పూర్,


శ్రీ మౌనిక ఏజన్సీస్ కొత్త బస్టాండ్, భీమ్‌గల్
డీలర్, ఎరువులు, విత్తనములు, మరియు పురుగు మందులు
సెల్, 9441539886
ప్రోప్రైటర్ రవీంధర్
నిజామాబాద్ జిల్లా ప్రజలకు
అధికారులకు, రైతన్నలకు
ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు
మరియు శ్రేయోభిలాషులకు,
ఏరువాక
శుభాకాంక్షలు



రైతు సోదరులకు ఏరువాక
శుభాకాంక్షలు
నిజామాబాద్ జిల్లా
ప్రజలకు,
రైతులకు,
అధికారులకు,
ప్రజా ప్రతినిధులకు
మిత్రులకు మరియు
శ్రేయోభిలాషులకు,
వాన కాల
శుభాకాంక్షలు
కె.జగదీష్ రెడ్డి
అర్బన్ ఏడీఏ,
నిజామాబాద్.


ప్రో.పి. సుధాకర్ గౌడ్
సెల్: 9440851239
గణేష్ ఏజన్సీ
పురుగు మందులు మరియు విత్తనములు
నాణ్యమైనవి అమ్మబడును.
వేల్పూర్ మండల ప్రజలకు
అధికారులకు, రైతన్నలకు ప్రజా
ప్రతినిధులకు, మిత్రులకు
మరియు శ్రేయోభిలాషులకు,
ఏరువాక శుభాకాంక్షలు
గ్రా॥ వేల్పూర్, జిల్లా నిజామాబాద్


రైతు సోదరులకు ఏరువాక శుభాకాంక్షలు
రైతు పది వేళ్ళు మట్టిలోకి వెళ్తేనే మన ఐదు వేళ్ళు
నోట్లోకి వెళ్తున్నాయి.. అలాంటి రైతన్న ఎప్పటికీ
బాగుండాలని వర్షాలు బాగా పడి, పంటలు బాగా
పండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...
నిజామాబాద్ జిల్లా ప్రజలకు, రైతన్నలకు
ఏరువాక శుభాకాంక్షలు..
ఎన్.రాజ్ కుమార్
అధ్యక్షులు
విక్రమ్ రెడ్డి
ఉపాధ్యక్షులు
సీడ్స్ & ఫెస్టిసైడ్స్ అసోసియేషన్
నందిపేట్, జిల్లా: నిజామాబాద్


SVSE
సెల్: 9963306673
9704302162
జిల్లా మరియు
మండల గ్రామ ప్రజలకు
అధికారులకు,
రైతన్నలకు ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు
మరియు శ్రేయోభిలాషులకు,
సూరంపూడి
బీమా రాజు
సూరంపూడి
రాజుకుమార్
ఏరువాక శుభాకాంక్షలు
శ్రీ విజయ సాయి ఇంజనీరింగ్ వర్క్స్ అచన్‌పల్లి రోడ్ బోధన్


ఏరువాక శుభాకాంక్షలు
మా దుకాణంలో నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు
లభించును. రైతు సోదరులు ఎల్లప్పుడు నాణ్యమైన
ఉత్పత్తులనే వాడండి.. అధిక దిగుబడిని పొందండి..
రైతులకు, మా కస్టమర్లకు ఏరువాక శుభాకాంక్షలు..
ఎ.ప్రసాద్, ప్రొప్రైటర్
శుభాకాంక్షలతో...
వాసవి సీడ్స్ & ఫెస్టిసైడ్స్
పురుగు మందులు మరియు విత్తనములు
ఇందల్‌వాయి బస్టాండ్, తిర్మన్‌పల్లి, నిజామాబాద్. సెల్: 9700394900, 9848917316


రైతు సోదరులకు ఏరువాక
శుభాకాంక్షలు
జిల్లా
ప్రజలకు,
రైతులకు,
ప్రజా ప్రతినిధులకు,
అధికారులకు,
మిత్రులకు మరియు
శ్రేయోభిలాషులకు,
వానకాల శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి..నిజామాబాద్.



రైతు సోదరులకు ఏరువాక శుభాకాంక్షలు
మా దుకాణంలో నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు
లభించును. రైతు సోదరులు ఎల్లప్పుడు నాణ్యమైన
ఉత్పత్తులనే వాడండి.. అధిక దిగుబడిని పొందండి..
రైతులకు, మా కస్టమర్లకు ఏరువాక శుభాకాంక్షలు..
MUQEEM
GANGA NARSAIAH
M/S. కిసాన్ అగ్రి ట్రేడర్స్
మా వద్ద నాణ్యమైన విత్తనాలు, పురుగుల మందులు, సేంద్రీయ ఎరువులు మరియు వేప పిండి లభించును.
ఆదిత్య హాస్పిటల్ ఎదురుగా, రైల్వేగేట్ ప్రక్కన, గ్రా॥ తిర్మన్‌పల్లి, మం॥ ఇందల్‌వాయి,
జి॥ నిజామాబాద్. సెల్: 9010679751, 9908748709






రైతన్నలకు ఏరువాక
శుభాకాంక్షలతో
నవతెలంగాణ ప్రత్యేక సంచిక
























తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభం

- **ఆయిల్‌ఫామ్ పంట సాగుపై రైతుల ఆసక్తి**
- **జిల్లాలో 800 ఎకరాల సాగు**

నవతెలంగాణ-లింగంపేట్

రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలనే ఆలోచనతో ఫామాయిల్ పంటలపై ఆసక్తి చూపుతున్నారు. సన్న చిన్న కారు రైతులు వరి, మొక్కజొన్న, సోయా ఇతర పంటలకు బదులుగా ఆయిల్‌ఫామ్ పంట సాగుపై ఆసక్తి చూపుతున్నారు.

కామారెడ్డి జిల్లాలో 800 ఎకరాల్లో 251 మంది రైతులు ఆయిల్ పంటను సాగు చేస్తున్నారు. జిల్లాలో ముఖ్యంగా జుక్కల్, మద్నూర్, మాచారెడ్డి, భిక్కనూర్, దోమకొండ, లింగంపేట్, ఎల్లారెడ్డి, తాడ్వాయి, సదాశివనగర్, గాంధారి, రాజంపేట్ మండలాలతో పాటు ఇతర మండలాల్లో ఫామాయిల్ పంటను సాగు చేస్తున్నారు.

ఎల్లారెడ్డి డివిజన్లో అధికం..

ఎల్లారెడ్డి డివిజన్లో ఆయా మండలాల్లో ఫామాయిల్ సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాస్థాయి ఆర్టిక ల్చర్ అధికారులు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తూ రైతులకు సూచనలు ఇస్తున్నారు. ఇందులో భాగంగానే డివిజన్ పరిధిలో 192 ఎకరాలలో 55 మంది రైతులు ఆయిల్‌ఫామ్ సాగు చేస్తున్నారు. గాంధారి మండలంలో 47 ఎకరాలలో 11 మంది రైతులు సాగు చేస్తున్నారు. లింగంపేట్ మండలంలో 33 ఎకరాలలో 13 రైతులు సాగు చేస్తున్నారు. ఎల్లారెడ్డి మండలంలో 37 ఎకరాలలో 12 మంది రైతులు, తాడ్వాయి మండలంలో 66 ఎకరాలలో 17 మంది రైతులు, సదాశివనగర్ 9 ఎకరాలలో 2 రైతులు ఆయిల్‌ఫామ్ పంటను సాగు చేస్తున్నారు.


ఫామాయిల్ పంట సాగు

ఆయిల్‌ఫామ్ ప్రాముఖ్యత..

ఆయిల్‌ఫామ్ స్వదేశమైన పశ్చిమ, మధ్య ఆఫ్రికా, అలాగే మలేషియా, ఇండోనేషియాలో రైతులు విస్తృతంగా పండిస్తారు. ఆయిల్‌ఫామ్ ఒకే కాండాన్ని కలిగి ఉంటుంది. సుమారు 20 మీటర్ల ఎత్తుకు చేరుకుంటుంది. ఇది పొట్టి కొమ్మలపై రద్దీగా ఉండే అనేక చిన్న పువ్వులను కలిగి ఉంటుంది. ఇది 4 సెంటీమీటర్ల పొడవు ఉన్న అండాకార పండ్ల పెద్ద సమూహంగా అభివృద్ధి చెందుతుంది. పండినప్పుడు, పండ్లు నల్లగా ఉంటాయి. కెర్నెల్ అని పిలువబడే ఒక న్యూ విత్తనాన్ని కలిగి ఉంటాయి. వాణిజ్య చమురు ఉత్పత్తి కోసం, పండు బాహ్య మాంసపు భాగం లైపాలిటిక్ ఎంజైమ్‌లను నాశనం చేయడానికి ఆవిరి చేయబడుతుంది. తరువాత నొక్కబడుతుంది. ఫలితంగా ఫామాయిల్ పేరే రంగులో ఉంటుంది. ఎందుకంటే కెరోటిన్లు ఉండటం వల్ల, పండు కెర్నెల్‌లను ఫామ్ కెర్నెల్ ఆయిల్‌ను తిరిగి పొందడం కొరకు మెకానికల్ స్క్రూ ప్రెస్‌లో నొక్కబడతాయి. ఫామ్ పండ్ల నుంచి పొందిన నూనెను సబ్బులు, సౌందర్య సాధనాలు, కొవ్వొత్తులు, జీవ ఇంధనాలు, లూబ్రికేటింగ్ గ్రీజులను తయారు చేయడానికి, టిన్‌ప్లేట్, కోటింగ్ ఐరన్ ప్లేట్లను ప్రాసెస్ చేయడంలో ఉపయోగిస్తారు. పామ్ కార్నెల్ ఆయిల్, విత్తనాల నుంచి మార్గరీస్, ఐస్ క్రీమ్, చాక్లెట్ మిఠాయిలు, కుకీలు, బ్రెడ్, అలాగే అనేక ఫార్మాస్యూటికల్స్ వంటి తినదగిన ఉత్పత్తులను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. కార్నెల్ ఆయిల్ తీసిన తరువాత కేక్ అవశేషాలు పశువుల మేతగా ఉపయోగించవచ్చు. ఈ మొక్క అనేక ఉపఉష్ణ మండల ప్రాంతాలలో అలంకరణగా కూడా పెంచబడుతుంది.

దిగుబడి నిచ్చే పంట

అన్ని శాశ్వత పంటలలో ఆయిల్‌ఫామ్ పంట అత్యధిక నూనె (ఫామాయిల్) దిగుబడి నిచ్చే పంటలలో ఒకటి. ఈ ఆయిల్‌ఫామ్ అధిక దిగుబడి నిచ్చే సామర్థ్యం కారణంగా దీనిని బంగారు తాటిగా భావిస్తారు. గ్రామంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. 100శాతం సబ్సిడీపై రైతులకు ఆయిల్ పరికరం అందిస్తున్నాం.

- జిల్లా హార్టికల్చర్ అధికారి, లోకేష్


ఫామాయిల్ పంటను పరిశీలిస్తున్న అధికారులు

రైతులకు ఉత్తమ సేవలు

- **చందూర్ సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్**



నవతెలంగాణ-వర్ని(చందూర్)

చందూర్ ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందిస్తున్నామని చందూర్ సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్ తెలిపారు. సొసైటీ పరిధిలో గల చందూర్, లక్ష్మాపూర్, కరేగాం, మేడిపల్లి, మేడిపల్లి తండాలలో గల రైతులకు సొసైటీ ద్వారా ఇప్పటికి మంచి సేవలు అందించినట్టు తెలిపారు. ఈ ప్రాథమిక సహకార సంఘంలో 1200 మంది సభ్యత్వం కలిగి ఉన్నారని, ఇప్పటికి వరకు 750 మంది రైతులకు కోటి 85లక్షలు బంగారు ఆభరణాలపై రుణాలు మంజూరు చేశామని అన్నారు. రైతుల సౌకర్యార్థం ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని వివరించారు. ట్రాక్టర్ లోన్‌లు, ధాన్యం కొనుగోలు ప్రతి పంట సీజన్‌లో రైతుల నుంచి గింజ పోకుండా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు సొసైటీ ద్వారా ఒక్కరికి ట్రాక్టర్ రుణం మంజూరు చేసిన్నట్లు, 8 మందికి హార్వెస్టర్‌లు సొసైటీ ద్వారా రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో సొసైటీ పరిధిలో లక్ష్మపూర్, కరేగాం గ్రామాల మధ్య 30 లక్షలతో సబ్ సెంటర్ నిర్మాణం చేపడుతున్నట్టు వివరించారు. 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో మేడిపల్లిలో 8లక్షల నిధులతో నిర్మాణం కొనసాగుతుందన్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సబ్ సెంటర్‌కు మరో 5లక్షల నిధులు మంజూరు చేసినారని అన్నారు. సొసైటీకి సహకార బ్యాంక్ సెటర్‌లతో అద్దె రూపంలో నెలకు రూ.15వేలు ఆదాయం సమాకూరుతుందని పేర్కొన్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, ఇంచార్జి సురేందర్‌రెడ్డి సహకారంతో రాబోయే రోజుల్లో చందూర్ సొసైటీని మరింత అభివృద్ధి పథంలో కొనసాగేలా కృషి చేస్తానని వివరించారు.

రైతు మురిసె..

- **వర్షంతో రైతుల్లో సంతోషం**

నవతెలంగాణ-జుక్కల్


జుక్కల్ మండలంలో సాగుచేసిన పంటలు

జూన్‌లో వర్షాలు లేక రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఆ నెలలో కురిసిన చిన్నాచితక వర్షాలకు విత్తనాలను విత్తుకున్నారు. తర్వాత చినుకూ వర్షం లేక ఆందోళన చెందారు. కాగా.. ఈ నెల మొదటి నుంచి వర్షాలు పడటంతో రైతుల్లో ఆనందం నెలకొంది. విత్తిన విత్తనాలు మొలకెత్తడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జుక్కల్ మండలంలో రైతులు పెసర, మినుము, సోయా, కంది, పత్తి ఇతర పంటలను సాగు చేశారు. ప్రస్తుతం వర్షాలు పడుతుండటంతో పంటలు కళకళలాడుతున్నాయి. ప్రస్తుతం రైతులు కలుపు తీయడం, మందులు పిచికారీ చేయడం పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. పంటలకు సరిపడా వర్షాలు పడుతుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన పెట్టుబడి వ్యయం

నవతెలంగాణ-లింగంపేట్

ఏటికేడు రైతులకు పంట సాగు భారమవుతోంది. ప్రధానంగా వ్యవసాయంలో ట్రాక్టర్ల సాయం తప్పనిసరి. వాటికి వాడే డీజిల్ ధర పెరగడంతో పాటు.. మరోవైపు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల ధరలు పెరగడంతో రైతులకు పెట్టుబడి వ్యయం పెరుగుతోంది.



కామారెడ్డి జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో తొలకరి జల్లులు కురవడంతో వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఇప్పటికే పలుచోట్ల వరి నాట్లు వేస్తున్నారు. ఈ వానాకాలం సాగు విస్తీర్ణం పెరిగింది. జిల్లాలో 5 లక్షల 36 వేల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది గడిచిన వాన కాలంలో 5 లక్షల పదహారువేలు ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఈ సీజన్లో వరి పంట సాగు పెరిగింది.

పెరిగిన విత్తనాల ధరలు..

ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువగా వరితోపాటు మొక్కజొన్న, సోయా, పత్తి పంటలు అధికంగా రైతులు సాగు చేస్తున్నారు. గత సంవత్సరం రూ.750 ఉన్న పత్తి విత్తనాల ప్యాకెట్ ధర ప్రస్తుతం రూ.810 పెరిగింది. అలాగే వరి, మొక్కజొన్న, సోయా ధరలు సైతం గణనీయంగా పెరిగాయి. అలాగే పురుగుల మందు ధరలు 35 శాతం పెరిగాయి. ధరలు పెరగడంతో ఎకరాకు మూడు వేల రూపాయల ఖర్చు అదనంగా పెరిగే అవకాశం ఉందని రైతన్నలు వాపోతున్నారు.



ఎరువుల ధరలకు రెక్కలు..

ప్రతి పంటకూ ఎరువులు తప్పనిసరి. దీంతో ఎరువుల ధరలకు రెక్కలు వచ్చాయి. ఒక యూరియా తప్ప మిగతా కాంప్లెక్స్ ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. కాంప్లెక్స్ ఎరువులు డీఏపీటీ మాత్రమే కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇస్తుంది. మిగతా వాటి ధరలు భారీగా పెరిగాయి. దీంతో రైతులు పంట సాగు చేసిన ఎరువులు కొనే పరిస్థితిలో లేరు. 2020 బస్తా ధర గతేడాది రూ.1250 ఉండగా, ప్రస్తుతం రూ.1500లకు పెరిగింది.

పెరిగిన ట్రాక్టర్ కిరాయి ధరలు..

పెట్రోల్, డీజిల్ ధరల పెరిగిన ప్రభావం పంటల సాగుపై చూపుతోంది. ట్రాక్టరు కిరాయి దారుల అధికంగా రేట్లను పెంచారు. దుక్కులు దున్నడానికి గత సంవత్సరం ఎకరాకు రూ.800 ఉంటే.. ప్రస్తుతం రూ.1000 తీసుకుంటున్నారు. కేజ్‌వీల్ ట్రాక్టర్ గంటకు రూ.1600 తీసుకుంటున్నారు. అదేవిధంగా కూలీల రేట్లు ప్రారంభంలోనే అధికంగా పెరిగాయి. ప్రస్తుతం ఎకరాకు వరి నాటు వేయాలంటే రూ.5000 గుత్తగా తీసుకుంటున్నారు.

c m y k

లాభాల బాటలో..
సాలూరా సహకార సంఘం

- సొసైటీ నిధులతో రైతుసేవా కేంద్రం నిర్మాణం
- అదనపు ఆదాయం కోసం వ్యాపార సముదాయం నిర్మాణం
- సొసైటీ చైర్మెన్ అల్లె జనార్ధన్ కృషితో లాభాల బాటలో సొసైటీ

దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు నిరంతరం ఉత్తమ సేవలందిస్తూ ముందుకు సాగుతోంది సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం. తెలంగాణ రాష్ట్రం రైతులకు ఎంత ప్రాముఖ్యతనిస్తుందో, ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతతో రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేస్తున్నారో వారికి నిరంతరం అండదండలుగా సాలూరా ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం తోడ్పాటు అందిస్తుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించిన బాటలో ముందుకు సాగుతోంది సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం.

నవతెలంగాణ-బోధన్

ప్రతి సంవత్సరం రైతులకు ఎన్నో రకాల సేవలు అందిస్తూ లాభాల బాటలో ముందుకు సాగుతుంది. రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచి వారికి ఇబ్బంది లేకుండా తమవంతు సేవలందిస్తున్నారు సహకార సంఘం అధ్యక్షులు అల్లే జనార్ధన్. ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సహకారంతో ఆయన సూచనలతో రైతులకు ఉత్తమ సేవలందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సహకార సంఘం పాలకవర్గం, సంఘ సభ్యుల సహకారంతో కోట్ల రూపాయల టర్నోవర్ సాధించినట్లు పేర్కొన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లో కొనుగోళ్ల ద్వారా 2022-23 సంవత్సరానికి గాను 30లక్షల రూపాయల ఆదాయం సమకూర్చినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క రైతుకు అందించాలనేది తన సంకల్పమని సొసైటీ అధ్యక్షులు అల్లె జనార్ధన్ పేర్కోన్నారు. అందులో భాగంగా తాను నిరంతరం రైతుల సమస్యలపై మాట్లాడుతూ తనవంతుగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. రైతులకు ఉత్తమ సేవలు అందించడంలో జిల్లాలోని పేరు సాధించామని హర్షం వ్యక్తం చేశారు. సొసైటీ నిధుల ద్వారా కొనుగోలు చేసిన మూడు ఎకరాలలో రైతుల సౌకర్యార్థం రైతు సేవ కేంద్రం నిర్మాణం కోసం 12 నుంచి 14 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అలాగే దానికి కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ.3లక్షలు, 4 వ్యాపార సముదాయం దుకాణాల కోసం రూ.12 లక్షలు వెచ్చించామని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ..

సాలురా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అన్ని రకాల సేవలు అందిస్తూ 2022-23 సంవత్సరానికి గానూ సుమారు 40 కోట్ల రూపాయల టర్నోవర్‌తో సంఘం అధ్యక్షులు అల్లె జనార్దన్, కార్యదర్శి బసవంతరావు డైరెక్టర్ల కృషితో సొసైటీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. సహకార సంఘం అధ్యక్షులు, సంఘం డైరెక్టర్ల కృషితో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నామని సొసైటీ అధ్యక్షులు అల్లె జనార్ధన్ తెలిపారు. సాలుర



సాలురా సొసైటీ భవనం

సొసైటీలో 1555 మంది సభ్యులు ఉన్నారని, సభ్యుల వాటాధనం 29.23 లక్షలు ఉందని అల్లె జనార్దన్ తెలిపారు. వారిలో రుణాలు పొందిన రైతులు 677 మంది ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతులకు 272.90 లక్షల స్వల్పకాలిక రుణాలు ఇచ్చినట్టు తెలిపారు. 43 మందికి 30లక్షల రూపాయల వరకు బంగారు ఆభరణాలపై రుణాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో 685 మంది రైతుల ద్వారా 54,127 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 11.50 కోట్ల రూపాయల మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. అలాగే రబీ సీజన్‌లో 709 మంది రైతుల ద్వారా 57,093 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 11.65 కోట్ల రూపాయల గిట్టుబాటు ధర కల్పించినట్లు తెలిపారు. మొత్తం 1,11,220 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు ద్వారా రైతులకు రూ.23.15 కోట్ల రూపాయల మద్దతు ధర అందించామన్నారు. అలాగే శనగ కొనుగోళ్ల ద్వారా 820 మంది రైతుల నుంచి 7906 క్వింటాళ్లు కొనుగోలు చేసి వారికి ప్రభుత్వం ద్వారా రూ.4.22 కోట్ల రూపాయలు మద్దతు ధర కల్పించామని, 158 మంది రైతుల నుంచి 1937 క్వింటాళ్ల సన్‌ఫ్లవర్ కొనుగోలు చేసి వారికి కోటి 24లక్షల మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. అలాగే 107 మంది రైతుల నుంచి 6557 క్వింటాళ్ల మొక్కజొన్న పంట కొనుగోలు చేసి కోటి 29 లక్షల రూపాయల మద్దతు ధర చెల్లించినట్లు తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎరువులు, విత్తనాలు క్రిమి సంహారక మందుల విత్తనాల ద్వారా 30.00 లక్షల రూపాయల ఆదాయం సొసైటీకి ఆర్జించినట్లు సహకార సంఘం అధ్యక్షులు అల్లె జనార్దన్ తెలిపారు.

అన్నదాతలకు అండగా ఉంటున్నాం



నిరంతరం డైరెక్టర్లు, సభ్యులు, సొసైటీ సీఈఓ, సిబ్బంది ససకారంతో అన్నదాతలకు అండగా ఉంటూ సొసైటీని అభివృద్ధి చేస్తున్నాం. దానికి ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ తమకు అందిస్తున్న సహాయ సహకారాలు మరిచిపోలేం. భవిష్యత్‌లో రైతులకు మరిన్ని ఉత్తమ సేవలు అందిస్తాం.

- సాలూరా సొసైటీ చైర్మెన్ అల్లె జనార్థన్

కూలీ కోసం వచ్చి..
ఉపాధి కల్పించే స్థాయికి..



అంకోల్‌క్యాంపు గ్రామం

- అంకోల్‌క్యాంప్ రైతులు
- కూరగాయలు సాగుచేస్తూ.. ఆదర్శంగా నిలుస్తూ..
- తక్కువ ఖర్చు ఎక్కువ లాభాలు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

గతంలో ఉపాధి లేక వ్యవసాయ కూలీ పని కోసం వలస వచ్చిన కూలీలు నేడు ఎందరికో ఉపాధి కల్పిస్తున్నారు అంకోల్ క్యాంప్ రైతులు. బాన్సువాడ నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండలంలోని అంకోల్ క్యాంప్‌లో నివసిస్తున్న రైతులు ఒక్కప్పుడు నారాయణఖేడ్ తాలూక చుట్టు పక్కల గ్రామాల నుంచి వలస వచ్చి ఇక్కడే స్థిరపడి కూరగాయలు సాగు చేస్తూ ఆదర్శ రైతులుగా నిలుస్తున్నారు.

గతంలో వర్షాధారంపై ఆధారపడి పంటలు సాగు చేసేవారు కొందరు రైతులు. ఆరు గాలం కష్టపడి పండించినా తక్కువ ఆదాయం వచ్చేది. గ్రామస్థాయిలో వ్యవసాయాధికారులు, గ్రామ సర్పంచ్ రాము అవగాహనలు కల్పించారు. దీంతో వారి సలహాలు, సూచనలు పాటిస్తూ కూరగాయలు సాగు చేసిన రైతులు లాభాలు తప్ప, నష్టాలు అనే మాటే మరిచారు. నసురుల్లాబాద్ మండలం అంకోల్ క్యాంప్ గ్రామంలో 70 నుంచి 80 శాతం వరకు రైతులు కూరగాయల సాగు చేస్తున్నారు. మండలంలో అంకోల్



అంకోల్‌క్యాంపులో వంకాయ పంట సాగు

క్యాంప్ కూరగాయల సాగుకు పెట్టింది పేరుగా మారింది. 300 ఎకరాల వరకు రైతులు కూరగాయల సాగు చేస్తున్నారు. తక్కువ పెట్టుబడి, తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు గడించే అవకాశాలు ఉన్నాయి.

నిజాంసాగర్ నీటిని వినియోగించుకుంటూ సంవత్సరానికి మూడు పంటలు పండిస్తున్నారు. డ్రిప్ సాయంతో రైతులు అన్ని రకాల కూరగాయలు, ఆకుకూరల పంటలు సాగు చేస్తున్నారు. పంటలను వాహనాల ద్వారా ప్రతి రోజు నారాయణఖేడ్, నిజామాబాద్, బాన్సువాడ, బోధన్‌కు తరలిస్తుంటారు. పనితోపాటు ప్రతిరోజు చేతి నిండా ఆదాయం వస్తుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో రైతు నెలకు సుమారు రూ.50 వేల నుంచి రూ.60వేల వరకు సంపాదిస్తున్నారు.

పండ్ల తోటలు, కూరగాయల సాగు..

గ్రామంలో 15 ఎకరాల్లో జామ, మరో 15 ఎకరాల్లో మామిడి పండ్ల తోటలు రైతులు సాగు చేస్తున్నారు. క్యారెట్, క్యాలీఫ్లవర్, క్యాబేజీ, వంకాయ, టమాట, బీరకాయ, సొరకాయ, మిర్చి, బీట్‌రూట్, బెండకాయ, దొండకాయ, చిక్కుడు కూరగాయలతోపాటు వివిధ రకాల ఆకు కూరలు సైతం సాగు చేస్తున్నారు. వీటిని ప్రతిరోజూ ఉదయం వాహనాల ద్వారా వివిధ గ్రామాల సంతలకు తరలిస్తారు.

గ్రామంలోనే ఉపాధి..

రైతులు కూరగాయల సాగు చేయడం ద్వారా నిత్యం పనులు దొరుకుతున్నాయి. ప్రతి రోజూ కూరగాయలను తెంపడం, శుభ్రం చేయడం, బస్తాల్లో నింపడం వంటి పనులు చేయడంలో కూలీలు అధికంగా అవసరం ఉంటారు. 300 ఎకరాల్లో కూరగాయలు సాగు చేయడంతో నిత్యం పనులు కొనసాగుతూనే ఉంటాయి. ఒక పక్క నారు వేయడం, మరో పక్క పంటలు తీయడంలో రైతులు బీజీబీజీగా ఉండిపోతున్నారు.

డ్రిప్ సాయంతో సాగు..

డ్రిప్ సాయంతో కూరగాయలను సాగు చేస్తున్నారు. దీని ద్వారా నీరు వృథా కాకుండా తక్కువ నీటితో ఎక్కువ పంటలు సాగు చేసే అవకాశం ఉంటుంది. కూరగాయల సాగుపై ఆసక్తి పెరగడంతో వివిధ రకాల కూరగాయలు పండిస్తున్నారు. కుటుంబ సభ్యులతో పాటు ఇతరుల సాయంతో పంటలు సాగు చేస్తున్నారు. సాగు చేసిన కూరగాయలను నిత్య సంతలకు తరలిస్తారు.

ఎంతో మందికి ఉపాధి..


గ్రామంలో ఎక్కువ మంది కూరగాయలు సాగు చేయడంతో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి. కూరగాయల పంటలు సాగు చేస్తే నిత్యం పనులు దొరుకుతాయి. కూరగాయలు సాగులో కూలీల ప్రోత్సాహం ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ మొత్తంలో పంటలను వేసే అవకాశాలు ఉన్నాయి. డ్రిప్ సాయంతో పంటలు సాగు చేస్తున్నాం. ప్రస్తుతం టమోటా, బెండకాయ, వంకాయ, బీరకాయ, గోబీ తదితర పంటలు పండిస్తుండటంతో చేతి నిండా పని దొరుకుతుంది. లాభాలు తప్ప నష్టాలు రావు.

- సర్పంచ్, రాము. అంకోల్‌క్యాంప్

ధాన్యం కొనుగోళ్లు విజయవంతం

- తడిసిన ధాన్యమూ తీసుకున్నాం
- కడ్తా సమస్యకు పలు కారణాలు
- అకాల వర్షాలతో రైతాంగం, మిల్లర్లు ఇబ్బందులు
- జిల్లాలో రికార్డుస్థాయిలో ధాన్యం దిగుమతి
- పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి చంద్రప్రకాశ్

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి


మాట్లాడుతున్న చంద్రప్రకాశ్



నిజామాబాద్ జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్లు విజయవంతమయ్యాయని జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి బి చంద్రప్రకాశ్ తెలిపారు. ఈ యేడాది అకాల వర్షాలతో ధాన్యం రెండు నుంచి మూడుసార్లు నానిందని, అయినప్పటికీ.. తడిసిన ధాన్యమూ కొనుగోలు చేశామని వివరించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల సమయంలో కడ్తా(తరుగు) తీయడానికి పలు కారణాలు ఉన్నాయని చెప్పారు. ఈ విషయంలో రైతుల ధోరణి కూడా మారాల్సిన అవసరముందని అన్నారు. సీఎంఆర్ రైస్ లక్ష్యం చేరిన రైస్ మిల్లర్లకు మాత్రమే ధాన్యం మిల్లింగ్‌కు అవకాశమిచ్చామని వివరించారు. నవతెలంగాణ 'వ్యవసాయ ప్రత్యేక సంచికకు జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి చంద్రప్రకాశ్ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

నిజామాబాద్ జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి మొత్తం ధాన్యం కొనుగోళ్లు ఎంత చేశారు? రైతులకు ధాన్యం డబ్బులు ఖాతాలో జమయ్యాయా?

జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆదేశాలనుసారం.. పౌరసరఫరాల శాఖ ఇతర శాఖల సమన్వయంతో రబీ సీజన్ ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేశాం. 95,954 మంది రైతులకు చెందిన 6.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. 13 వందల కోట్లు రైతుల ఖాతాలో జమ అయ్యాయి. రబీ సీజన్‌లో మొత్తం 11,51,039 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యింది. స్థానిక, ఇతర అవసరాల పోను 10,99,279 మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వచ్చింది. ఇందులో 1,99,279 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్ల కొనుగోలు చేశారు. 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సివిల్ సప్లై శాఖ నుంచి కొనుగోలు చేయాలని అంచనాలు రూపొందించుకున్నాం. ఇందుకోసం 483 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మొత్తంగా 469 కేంద్రాల ద్వారా కొనుగోలు పూర్తి చేశాం. కానీ 20-30 సంవత్సరాల్లో ఎప్పుడూ లేని విధంగా ఈ యేడాది అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసింది. ఒక్కో రైతుకు చెందిన ధాన్యం రెండు నుంచి మూడుసార్లు తడిసింది. మొలకలు వచ్చిన పరిస్థితి ఉంది. అయినప్పటికీ.. కేంద్రాలకు వచ్చిన మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం.

ధాన్యం కొనుగోళ్లలో పెద్దఎత్తున తరుగు తీస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. దీనిపై ఏమంటారు?

కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర దక్కాలంటే కొన్ని ప్రమాణాలు పాటించాలి. మట్టి, రాళ్లు, పెల్లలు, చెత్త, తాలు మొదలైనవి కేవలం 1 శాతం మాత్రమే ఉండాలి. రంగు మారిన, మొలకెత్తిన ధాన్యం 5 శాతం మాత్రమే ఉండాలి. తేమ 17 శాతం ఉండాలి. ఈ ప్రమాణాలు పాటిస్తేనే కేంద్రం నిర్దేశించిన కనీస మద్దతు ధర దక్కుతుంది. అలాగే మిల్లింగ్ తరువాత సీఎంఆర్ బియ్యం టార్గెట్ చేరుకుంటుంది. కానీ ఇంతకుముందు చెప్పినట్టుగా ఈ యేడాది అకాల వర్షాల వల్ల ధాన్యం పూర్తిగా నానిపోయింది. తేమ శాతం రాలేదు. రంగుమారింది. కొన్ని చోట్ల మొలకలు కూడా వచ్చాయి. ఈ ధాన్యాన్ని మిల్లింగ్ చేసేందుకు మిల్లర్లు ముందుకు రాలేదు. ఒకవేళ ఇదే విధంగా మిల్లింగ్ చేస్తే సీఎంఆర్ బియ్యం టార్గెట్ చేరుకోమని, మిల్లర్లు కూడా వెనకడుగు వేశారు. దీంతో చాలా మంది రైతులు స్వచ్ఛందంగా తరుగు పోయినా పర్వాలేదు. తీసుకోండి అని మిల్లర్లకు సూచించారు. పైగా కొన్ని చోట్ల అవకాశమున్నా చన్నీ పట్టకుండా నేరుగా మట్టి, తాలుతోనే కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొస్తున్నారు. కొంత తరుగు తీసినా పర్వాలేదు అనే ధోరణి రైతుల నుంచి వస్తోంది. తరుగు తీయకుండా ధాన్యం కొనుగోలు చేయాలంటే తాలు, మట్టి లేకుండా శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొస్తే ఎలాంటి తరుగు తీయకుండా చర్యలు చేపడతాం.

జిల్లాలో మిల్లర్లు సీఎంఆర్ బియ్యం టార్గెట్ చేరుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి? వాస్తవాలేంటి?

నిజామాబాద్ జిల్లాలో మొత్తం 341 రైస్‌మిల్లులున్నాయి. కానీ ఈ రబీ సీజన్‌లో కేవలం 247 రైస్ మిల్లులకు ధాన్యం మిల్లింగ్‌కు అవకాశమిచ్చాం. గత ఖరీఫ్, రబీ సీజన్‌లో సీఎంఆర్ బియ్యం టార్గెట్ చేరుకున్న మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేశాం. సీఎంఆర్ టార్గెట్ చేరని మిల్లులను డిఫాల్టర్లుగా ప్రకటించాం. అయితే రబీలో 'రా' రైస్ ఇవ్వాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనతో మిల్లర్లు కూడా ఇబ్బందులు పడుతున్నారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం మిల్లింగ్ చేయించడంతో సీఎంఆర్ రైస్ టార్గెట్ చేరడం లేదన్న వాదన మిల్లర్ల నుంచి వస్తోంది. అయినప్పటికీ.. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం.

జిల్లాలోని రైతులకు మీరిచ్చే సలహాలు, సూచనలు ఏంటి?

రైతులందరూ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పొందాలి. అలాకాకుండా బయట దళారులకు అమ్మి నష్టపోవద్దు. కడ్తా తీయకుండా ధాన్యాన్ని శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి లాభాలు పొందాలి.

మిల్లర్లందరూ డిఫాల్టర్లయ్యే ప్రమాదం

- ఎఫ్‌సీఐ తీరుతో మిల్లర్లు ఇబ్బందులు
- పౌరసరఫరాల శాఖాధికారి జగదీష్‌కుమార్

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎంఆర్ బియ్యం దించుకోవడంలో ఎఫ్‌సీఐ(ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) చేస్తున్న తాత్సారంతో జిల్లాలోని మిల్లర్లందరూ డిఫాల్టర్లయ్యే ప్రమాదముందని పౌరసరఫరాల శాఖ మేనేజర్ జగదీష్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో రైస్‌మిల్లుల పరిస్థితి, సీఎంఆర్ బియ్యం లక్ష్యంపై నవతెలంగాణతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

"రబీ, ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైస్ మిల్లర్ల వద్ద పది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉంది. ఈ ధాన్యం మిల్లింగ్ చేస్తే 6.70 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లర్ల నుంచి రావాలి. మిల్లర్లు బియ్యం మిల్లింగ్ చేసి పంపిచేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ.. వాటిని దించుకోవడంలో ఎఫ్‌సీఐ ఆలస్యం చేస్తోంది. ప్రస్తుతం జిల్లాలో వారానికి ఒక ఏసీక్(లారీ) కూడా ఖాళీ కావడం లేదు. ఇదే విధంగా బియ్యం దించుకుంటే రబీ, ఖరీఫ్ సీజన్ లక్ష్యం పూర్తయ్యేందుకు రెండు సంవత్సరాల కాలం పడుతుంది. అదే జరిగితే జిల్లాలోని మిల్లర్లందరినీ డిఫాల్టర్లుగా ప్రకటించాల్సిన పరిస్థితి వస్తుంది. జిల్లాలోని మిల్లర్లం దరూ డిఫాల్టర్లు అయితే ఈ ఖరీఫ్ సీజన్ ధాన్యం మిల్లింగ్ ఎలా సాధ్యమవుతుంది? సెప్టెంబర్-అక్టోబర్ నాటికి మిల్లర్లు సీఎంఆర్ టార్గెట్ చేరుకోవాలి" అని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారు లకు నివేదించామని తెలిపారు. గతంలో ఎఫ్‌సీఐ నిల్వ చేసే గోదాములను వదులుకోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వివరించారు. పైగా బియ్యం ఎగుమతిలోనూ తీవ్ర జాప్యం జరుగుతోందని అన్నారు. గతంలో ఒక్క నిజామాబాద్ జిల్లా నుంచి 50 వ్యాగన్ల బియ్యం ఎగుమతి అయ్యేదని, కానీ ఇప్పుడు కామారెడ్డి, నిజామాబాద్ రెండు జిల్లాలకు కలిపి కూడా 15 వ్యాగన్లు కూడా ఎగుమతి కావడం లేదని వివరించారు.


మాట్లాడుతున్న జగదీశ్‌కుమార్



చెరుకు రైతులకు చేయూత

సహాయ చెరుకు కమిషనర్ వెంకట రవి

నవతెలంగాణ-కామారెడ్డి


మాట్లాడుతున్న వెంకటరవి

ప్రభుత్వం చెరుకు రైతులకు చేయూతనందిస్తున్నట్టు సహాయ చెరుకు కమిషనర్ వెంకట రవి తెలిపారు. నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు చెరుకు 9000 ఎకరాలలో సాగు అయింది. చెరుకు రైతులకు సబ్సిడీ పైన స్ప్రేలు, కలుపు మందులు అందిస్తున్నాము. చెరుకు పంట ఒక ఎకరానికి 29-30 టన్నుల దిగుబడి వస్తుంది. ఒక టన్నుకి 3472 రూపాయల ధరను కట్టిస్తుంది. వరి పంటను సంవత్సర కాలంలో రెండు సార్లు వేయవలసి ఉంటుంది. చెరుకు పంట కాలం ఒక సంవత్సరం ఉంటుంది. పంట వేయడానికి ముందు దుక్కి దున్ని కాలువలు చేసుకుని అందులో చెరుకును ముక్కలుగా కట్ చేసి కాలువలో తొక్కాలి. ఇలా ఒక్కసారి చేస్తే చాలు. చెరుకు పంట పూర్తయిన తర్వాత క్రషింగ్ అయ్యాక మరలా దుక్కి దున్ని కాలువలు చేయవలసిన అవసరం లేదు. క్రషింగ్ అయిన తరువాత యథావిధిగా నీటిని అందిస్తే చెరుకు పంట మళ్లీ వస్తుంది. కలుపు మందులు చల్లి పం టను పండించు కోవచ్చు. చెరుకు పంటకు అడవి పందుల బాధ నుండి తప్పించుకోవాలంటే పంట చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలి. చెరుకు పంటలు వేసుకోవ డానికి రైతులు ముందుకు రావాలని సూచించారు.



పసందైన పందిరి సాగు

- కూరగాయల సాగుపై రైతుల ఆసక్తి
- ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరింత ముందుకు

నవతెలంగాణ-లింగంపేట్



జిల్లాలోని చిన్న సన్నకారు రైతులు ప్రత్యామ్నాయ పంటలుసాగుపై ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా జిల్లాలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించాలని ఉద్దేశంతో రైతులు వరి మొక్కజొన్న చెరుకు సోయా పంటలకు స్వస్తి పలికి కూరగాయల పంట పందిరిపై కూరగాయల సాగుపై ఆసక్తి చూపుతున్నారు.

జిల్లాలో వ్యవసాయానికి అనుకూలంగా 5 లక్షల 40 వేల ఎకరాల భూమి ఉంది. ఇందులో ఈ ఖరీఫ్ సీజన్లో ఐదు లక్షల 30 వేల ఎకరాలు వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. ఇందులో భాగంగా 8 వేల ఎకరాల్లో కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు.

ప్రస్తుతం మనిషి రోజువారి జీవితంలో కూరగాయలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. కానీ వాటిని పండించడానికి రైతులు ఎక్కువగా మక్కువ చూపడం లేదు. ప్రతి ఒక్కరి మనసులో వరి మొక్కజొన్న పత్తి చెరుకు లాంటి త్రైమాసిక, అర్ధ వార్షిక, వార్షిక పంటలను సాగు చేయడానికి రైతాంగం మక్కువ చూపిస్తున్న ఈ రోజుల్లో, అందరి రైతుల ఆలోచనలకు వ్యతిరేకంగా పంటల ను ఎంపిక చేసుకొని కొద్ది మంది రైతులు కూరగాయల పంటలను సాగు చేస్తూ తక్కువ భూమిలో తక్కువ పెట్టుబడితో కూరగాయల పంటల ను సాగు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. కూరగాయల పంటలను సాంప్రదాయ పద్ధతులలోనే కాకుండా పందిరి కూరగాయల పద్ధతిలో కూడా కూరగాయలను సాగు చేస్తూ నేటి పరిస్థితుల్లో ముందుకు వెళ్తున్నారు.

జిల్లాలో 8 వేల ఎకరాల్లో సాగు

కామారెడ్డి జిల్లా వివిధ మండలాల్లో 8 వేల ఎకరాల్లో కూరగాయల పంటలు సాగు అవుతున్నాయి. జిల్లాలోని రాజంపేట్ మండలం బసనపల్లి, శివయ్య పల్లి, కామారెడ్డి మండలం లింగాపూర, సదాశివ్ నగర్ మండలం కుప్పిర్యాల్, మర్కల్, తాడ్వాయి మండలం బ్రాహ్మణపల్లి, దేవయపల్లి, కృష్ణాజివాడి, భిక్కనూర్ మండలం గురజాకుంట, రామేశ్వరపల్లి, లింగంపేట్ మండలం పలు తండాలల్లో సైతం రైతులు పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నారు.

షట్పల్లి సంగారెడ్డి గ్రామంలోని గుర్రపు సంతోష్ కుమార్ తనకున్న 10 గుంటల భూమిలో పందిరి సాగు పద్ధతితో కూరగాయలను గత రెండున్నర సంవత్సరాల నుండి సాగు చేస్తూ సంప్రదాయక పంటలైన వరి, మొక్కజొన్న, పంటల కంటే నాణ్యమైన దిగుబడులను ఈ పద్ధతి ద్వారా సాధిస్తున్నాడు.

అదేవిధంగా పరమల్ల గ్రామంలో గతంలో తండా ప్రజలు మాత్రమే కూరగాయ పంటలను సాగు చేసేవారు. ప్రస్తుతం పర్మల్ల గ్రామంలో సైతం పలు వురు రైతులు సాగుకు ముందుకు వచ్చారు. టమాట, వంకాయ, బెండకాయ, బీరకాయ, కాకరకాయ, చిక్కుడు, ఆకుకూరలైన తోటకూర, పాలకూర, కొత్తిమీర దీర్నిస్ ఉల్లి లాంటి పంటలు సాగు చేస్తూ స్థానిక మార్కెట్లలో రైతులు విక్రయిస్తున్నారు.

ఈ కూరగాయల పంటల సాగుకు అలవాటైన రైతులు వారి కుటుంబం ప్రతిరోజు వారి అవసరాలకు పోను మిగిలిన కూరగాయలను విక్రయిస్తూ తమ జీవనోపాధి కల్పించుకుంటున్నారు. రైతులు ఈ కూరగాయల పంటలే కాకుండా కాలాన్ని బట్టి వాతావరణంలోని మార్పులను బట్టి కర్బూజా, పుచ్చకాయ, దోసకాయ లాంటి పంటలను కూడా సాగు చేస్తూ మిగతా రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరింత సాగు

కూరగాయలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరింత సాగు చేయడానికి ముందుకు వస్తామని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో కూరగాయలు పండించే రైతులు వారం సంతతో పాటు జిల్లా కేంద్రానికి తీసుకెళ్తున్నారు. మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని రైతులు కోరుతున్నారు. అప్పుడు ప్రతి గ్రామంలో రైతులు కూరగాయల పంటలు సాగు చేయడానికి ఆసక్తి చూపే అవకాశం ఉంది.



పందిరిసాగులో కూరగాయలు పండిస్తున్న రైతులు

ఆయిల్ ఫాం సాగుతో అధిక లాభాలు

- డిహెచ్ఎస్ఓవి విజయభాస్కర్

నవతెలంగాణ-కామారెడ్డి



విజయభాస్కర్

ఆయిల్ ఫాం సాగుతో అధిక లాబాలు పొందవచ్చని డిహెచ్ఎస్ఓవి విజయభాస్కర్ తెలిపారు. నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. 5 ఎకరాలు, 10 ఎకరాలు ఆపై వ్యవసాయ భూమి ఉన్న వారు అధిక ప్రాధాన్యత చూపుతున్నారు. ఆయిల్ ఫాం సాగుకు ప్రభుత్వం అన్నివిధాల సహాయ సహకారాలను అందజేస్తుంది. సాగు కావలసిన పెట్టుబడికి ప్రభుత్వమే సబ్సిడి ఇస్తుంది. సంవత్సరానికి ఒక ఎకరానికి 4200 రూపాయల చొప్పున సబ్సిడిని 4 సంవత్సరాల పాటు రైతుకు అందజేస్తుంది.

పంట దిగుబడి..

ఆయిల్ ఫాం చెట్లు ఒక ఎకరానికి 50 మొక్కలు పడుతాయి. ఒక మొక్కకి 1000 రూపాయలు ఖర్చు అవుతుంది. కానీ రైతు ఒక మొక్కకి 20 రూపాయలు కట్టాలి. మిగతావి సబ్సిడి వస్తుంది. రైతులకి 4 సంవత్సరాల వరకు 4200 రూపాయలను ప్రభుత్వం అందిస్తుంది. పంట చేతికి వచ్చేసరికి 4 సంవత్సరాల కాలం పడుతుంది. ఒక ఎకరాకు 7 టన్నులు, 7 సంవత్సరాల తర్వాత ఎకరాకి 12 టన్నులు దిగుబడి వస్తుంది.

అందులో అంతర్గత పంటలు సోయాబిన్, కూరగాయలు తదితర చిన్న పంటలు వేసుకోవచ్చు. ఆయిల్ ఫాం ఇప్పటి వరకు కామారెడ్డి జిల్లాలో 9 వందల ఎకారాల్లో సాగు అయింది. విశ్వతేజ ఆయిల్ ఫాం ఇండస్ట్రియల్ వారి ఆద్వర్యంలో పంట సాగు ప్రక్రియ నడుస్తున్నది. కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం ఉంది. రైతులు ముందుకు రావాలి.



కిసాన్ హైబ్రీడ్ సీడ్స్‌తో రైతులకు అధిక దిగుబడులు, లాభాలు

- మేనేజింగ్ డైరెక్టర్ జి. వినోద్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



వినోద్‌రెడ్డి

కిసాన్ హైబ్రీడ్ సీడ్స్‌తో రైతులకు అధికంగా పంట దిగుబడులు వచ్చి లాభాలు వస్తాయని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జి.వినోద్‌రెడ్డి తెలిపారు. నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. 'రైతు కుటుంబం నుంచి వచ్చిన నేను.. నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతుల కష్టాలు చూసి నా వంతుగా నాణ్యమైన అధిక దిగుబడులు వచ్చేలా విత్తనాలు అందిస్తున్నాము. 2010లో కిసాన్ హై బ్రీడ్ సీడ్స్‌ను ప్రారంభించాం. నాటి నుంచి ఖరీఫ్, రబీ సీజన్‌లకు గాను రైతులకు అధిక దిగుబడి వచ్చేలా వరి, మొక్కజొన్న, నువ్వులు, గడ్డి జొన్నలు తదితర విత్తనాలు అందజేస్తున్నాం. వీటితో అధిక దిగుబడి పొందుతున్నట్టు రైతులు తెలుపుతుండటం మాకు సంతోషం. ఈ సంవత్సరం మొక్కజొన్నలో కిసాన్ ఇంద్ర అనే రకం వర్షకాలానికి మంచి అనుకూలమైన పంట. రైతులకు అధిక దిగుబడి వస్తుంద'ని తెలిపారు.

మార్కెటింగ్ మేనేజర్ సతీశ్ మాట్లాడుతూ పంటలపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మార్కెటింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటున్నారు.

రైతు బీమాతో ధీమా

- రైతు పక్షపాతి సీఎం కేసీఆర్
- రైతుబంధు సమితి బీబీపేట్ మండల అధ్యక్షుడు నాగరాజ్ గౌడ్

నవతెలంగాణ-బీబీపేట్



నాగరాజ్‌గౌడ్

బీబీపేట్ మండలంలోని అన్ని గ్రామాల రైతులు నూతనంగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని రైతు బీమా తో రైతు కుటుంబాలకు ధీమా అవుతుందని బీబీపేట్ మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు అంకన్నగారి నాగరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రం చేయని రైతు బీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తుందని 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు వయసు గల రైతులు అర్హులని 2023 -2024 సంవత్సరానికి గాను బీమా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దేశంలోనే రైతులకు రైతు బీమా కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని మరణించిన రైతు కుటుంబానికి 5 లక్షల రూపాయలు బీమా ఇవ్వడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. ఒక్క గుంట నుంచి ఎన్ని ఎకరాలు ఉన్న రైతుకైనా ప్రమాదవశాత్తు కానీ ఏ ఇతర కారణాల వల్ల మరణించిన రైతు కుటుంబాలు ఆగం కావద్దని వారిని ఆర్థికంగా ఆదుకునే ఉద్దేశంతో వారి కుటుంబ సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప ఆలోచనే రైతు బీమా పథకమని చెప్పారు. అన్నదాతల శ్రేయస్సు కోసం రాష్ట్ర సర్కార్ అనేక పథకాలను అమలు చేస్తున్నదని సాగు మొదలు పంట చేతికొచ్చాక ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. బీబీపేట్ మండలంలో 2018లో 25 కుటుంబాలకు, 2019లో 20 కుటుంబాలకు, 2020లో 47 కుటుంబాలకు, 2021లో 32 కుటుంబాలకు, 2022లో 25 కుటుంబాలకు మొత్తం149 మందికి 7కోట్ల 45లక్షల రూపాయలు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందన్నారు.


బీబీపేట్ మండలంలో ఇప్పటికే రైతు భీమా పథకంలో 6187 రైతులు నమోదయి ఉన్నారని వారం దరికీ యధా విధిగా భీమా రెన్యువల్ అవు తుం దన్నారు. జూన్ 18 లోపు 671 మంది రైతులు కొత్తగా పట్టా పాస్ బుక్ పొందారని వారందరూ ఆగష్టు 5 వ తేదీ లోపు రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ వ్యవసాయ శాఖ అధికారులను నిరంతరం క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలు అందుబాటులో ఉంటూ మరణించిన రైతు బీమా ధ్రువపత్రాలు పూర్తిచేసి బాధిత కుటుంబాలకు సకా లంలో బీమా సొమ్ము అందేలా చర్య లు తీసుకో వాలని ఆదేశిం చారని అన్నారు.

బీమా దరఖాస్తు ఫారం నింపి దానితోపాటు రైతు నూతనంగా వచ్చిన పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు ఒకవేళ నామిని 18 సంవత్సరాలకు తక్కువగా ఉన్నచో అపాయింట్ ఆధార్ కార్డు ఆయా ధవపత్రాలు జిరాక్స్ లు, బీమా ఫారం తో ఆగష్టు 5 తేదీ లోపు జతచేసి ఆయా క్లస్టర్ పరిధిలోని సంబంధిత ఏఈఓ లకు అందించాలని ఆయన కోరారు.


రైతు సోదరులకు ఏరువాక శుభాకాంక్షలు
రైతు పది వేళ్ళు మట్టిలోకి వెళ్తేనే మన ఐదు వేళ్ళు నోట్లోకి వెళ్తున్నాయి... అలాంటి రైతన్న ఎప్పటికీ బాగుండాలని వర్షాలు బాగా పడి, పంటలు బాగా పండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... నిజామాబాద్ జిల్లా ప్రజలకు, రైతన్నలకు మరియు ప్రజాప్రతినిధులకు ఏరువాక శుభాకాంక్షలు..
శుభాకాంక్షలతో...
మోతె రాజేశ్వర్
పి.ఏ.సి.ఎస్. చైర్మన్
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం
గ్రా॥ మోతె, మం॥ వేల్పూర్, జి॥ నిజామాబాద్



రైతు సోదరులకు ఏరువాక,
శుభాకాంక్షలు
ప్రో. సిద్ధరాములు, సెల్. 9490013064
శ్రీ సిద్ధ రామేశ్వర సీడ్స్ & పేస్టిసైడ్స్
మా వద్ద సరసమైన ధరలకే పురుగు మందులు, విత్తనాలు లభించును.
జిల్లా మరియు మండల ప్రజలకు, అధికారులకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు, శుభాకాంక్షలు
సిద్ధరాములు,
శ్రీ సిద్ధరామేశ్వర సీడ్స్ & పేస్టిసైడ్స్,
గ్రా॥ పర్మల్ల, మం. లింగంపేట్.


రైతులకు ఏరువాక, వానకాలం శుభాకాంక్షలు
నిజామాబాద్ జిల్లా ప్రజలకు అధికారులకు, రైతన్నలకు ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు, శుభాకాంక్షలు
రైతులు వ్యవసాయ, అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలి.
నాణ్యమైన విత్తనాలు, నాటండి, అధిక దిగుబడి పొందండి.
విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు లైసెన్స్ పొందిన అధికృత డీలర్స్ వద్దనే కొనుగోలు చేయాలి.
ఒరిజినల్ రశీదులను తప్పనిసరిగా తీసుకోవాలి.
డి. సౌమ్య
మండల వ్యవసాయ అధికారిణి, నిజామాబాద్ అర్బన్.
రైతే రాజు


రైతు సోదరులకు ఏరువాక,
శుభాకాంక్షలు
జిల్లా మరియు మండల ప్రజలకు, రైతులకు, ప్రజా ప్రతినిధులకు మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు, ఏరువాక శుభాకాంక్షలు
శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సీడ్స్ ఫర్టిలైజర్, తాడ్వాయి.


రైతు సోదరులకు ఏరువాక శుభాకాంక్షలు
భీమ్‌గల్ మండల రైతు సోదరులకు, అధికారులకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, బంజార నాయకులకు, సోదరులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
ఏరువాక శుభాకాంక్షలు..
శుభాకాంక్షలతో...
బాదవత్ శర్మ నాయక్
రైతు బంధు, బంజార సేవా సంఘం మండల అధ్యక్షులు, భీమ్‌గల్
మాలవత్ వెంకటేష్ నాయక్
పి.ఎ.సి.ఎస్. చైర్మన్ ముచ్కూర్


రైతు సోదరులకు ఏరువాక శుభాకాంక్షలు
నిజామాబాద్ జిల్లా ప్రజలకు అధికారులకు, రైతన్నలకు ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు,
శుభాకాంక్షలు
రైతులు వ్యవసాయ, అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలి.
నాణ్యమైన విత్తనాలు, నాటండి, అధిక దిగుబడి పొందండి.
విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు లైసెన్స్ పొందిన అధికృత డీలర్స్ వద్దనే కొనుగోలు చేయాలి.
ఒరిజినల్ రశీదులను తప్పనిసరిగా తీసుకోవాలి.
రైతు బాగుంటే, దేశంలో ఆరోగ్యం సిరి సంపదలు బాగుంటాయి
జాదవ్ హీరా
వ్యవసాయ అధికారిణి, నిజామాబాద్ రూరల్.


రైతులకు ఏరువాక శుభాకాంక్షలు
మా కంపెనీలో నాణ్యమైన విత్తనాలు లాభించును
రైతు సోదరులు ఎల్లప్పుడు నాణ్యమైన ఉత్పత్తులనే వాడండి.. అధిక దిగుబడిని పొందండి.
రైతులకు, మా కస్టమర్లకు ఏరువాక శుభాకాంక్షలు..
Sri Rama Seeds
డి.బాజన్న
శ్రీ రామా సీడ్స్ కో.-
ప్రొడక్షన్ మరియు మార్కెటింగ్ ఆఫ్ సీడ్స్
కశి హనుమాన్ కాలనీ, హోమ్.నెం. 4-5-68/5/1, మం॥ఆర్మూర్.


రైతు సోదరులకు ఏరువాక శుభాకాంక్షలు..
రైతు పది వేళ్ళు మట్టిలోకి వెళ్తేనే మన ఐదు వేళ్ళు నోట్లోకి వెళ్తున్నాయి..
అలాంటి రైతన్న ఎప్పటికీ బాగుండాలని వర్షాలు బాగా పడి, పంటలు బాగా పండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...
నిజామాబాద్ జిల్లా ప్రజలకు, రైతన్నలకు మరియు ప్రజాప్రతినిధులకు
ఏరువాక శుభాకాంక్షలు..
Kisan Seeds
డబుల్‌గోల్డ్-99
DOUBLE GOLD-99
తెలివైన రైతుల మొదటి ఎంపిక కిసాన్ సీడ్స్ వారి
డబుల్ గోల్డ్-99 హైబ్రిడ్ మొక్కజొన్న
Kisan Seeds
శ్రీ లక్ష్మీ
SRI LAXMI
అధిక దిగుబడులకు రారాజా కిసాన్ సీడ్స్ వారి
శ్రీ లక్ష్మీ హైబ్రిడ్ మొక్కజొన్న
Kisan Seeds
HYBRID CORN SEEDS
KISAN INDRA
Farmer's first choice
KISAN HYBRID SEEDS
4-7-126/1, ARMOOR - 503224, NIZAMABAD DIST, TELANGANA, INDIA
Email: kisanhybridseeds3273@gmail.com Ph: +91 8464058773

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-రామారెడ్డి

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రెడ్డి పేట గ్రామానికి చెందిన బొప్పాపురం లక్ష్మి (55) గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన, నయం కాకపోవడంతో, జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. భర్త బొప్పాపురం బాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై అనిల్ తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



మృతిచెందిన లక్ష్మి

కడుపు నొప్పి బాధ భరించలేక యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలం తిరుమనపల్లి గ్రామానికి చెందిన కంకటి రాజా సందీప్ (24) గత కొన్ని రోజుల నుండి కడుపునొప్పి బాధతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం ఉదయం తల్లి బసవ ఆమె తల్లిగారింటికి ఆరుగొండకు వెళ్ళినది. తమ్ముడు అంకిత్ అదే గ్రామంలో రాత్రి 10 గంటలకు స్నేహితుల దగ్గరికి వెళ్ళినాడు. ఇంటిలో మొత్తం ముగ్గురే ఉంటారు. తల్లి బసవ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

సమ్మె పట్ల వివక్ష తగదు

- జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప జేయాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో

నవతెలంగాణ-కంఠేశ్వర్/మోపాల్/డిచ్‌పల్లి/నవీపేట్

గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికుల న్యాయమైన సమ్మె పట్ల వివక్ష తగదని సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల సమ్మెకు మద్దతు సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్ వద్ద సోమవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ గత 12 రోజుల నుండి గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమైంది. ఎండ, వాన, చలిలో ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న పంచాయతీ సిబ్బంది పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వివక్ష పాటించడం శోచనీయమన్నారు. జీపీ కార్మికులు నూటికి 80శాతం మంది దళితులు కావడం వల్లే వివక్ష కొనసాగిస్తున్నారా అని ఆమె ప్రశ్నించారు. కరోన వంటి క్లిష్ట పరిస్థితులలోకూడా తమ ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించారని గుర్తుచేశారు. ఎన్నికలకు ముందు పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని సీఎం వాగ్దానం చేసి 9 ఏండ్లు గడిచినా ఎందుకు చేయలేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మిక జేఏసీని చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఇవిఎల్ నారాయణ, సిఐటియు జిల్లా నాయకులు కటారి రాములు, కృష్ణ , నర్సయ్య, గంగామణి, నాగమణి, సాయిలు భాస్కర్ మత్తు రాజు అంజయ్య పాల్గొన్నారు.

మోపాల్ : మోపాల్ మండల కేంద్రంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు జిల్లా కమిటీ నాయకులు కటారి రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గ్రామపంచాయతీ కార్మికుల బ్రతుకులు మారుతాయి అని అనుకున్నాం కానీ రోజురోజుకీ వీరి పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్ ధర్మానందు, ఎం శ్రీనివాస్, ఆర్. శ్రీనివాస్, భూలక్ష్మి, సావిత్రి, ప్రదీప్ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : సీఐటీయూ ఆధ్వర్యంలో ఇందల్‌వాయి మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి, ర్యాలీగా వెళ్లి బస్టాండ్ వద్ద రాస్తారోకో చేపట్టారు. నాయకులు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్, గంగారాం, సీఐటీయూ మండలాధ్యక్షులు గంగారాం తదితరులు పాల్గొన్నారు.

నవీపేట్‌లో జీపీ కార్మికులు ప్రధాన రహదారిపై నాయక్‌వాడీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు.



నిజామాబాద్ నగరంలో రాస్తారోకో చేపట్టిన కార్మికులు, నాయకులు



మోపాల్‌లో ధర్నా చేపట్టిన కార్మికులు, నాయకులు



రాస్తారోకో చేపట్టిన కార్మికులు, నాయకులు

ఆర్టీసీలో కొత్త స్కీం

- రూ.500కే 'పల్లెవెలుగు టౌన్ బస్‌పాస్'

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ఆర్టీసీలో కొత్త కొత్త స్కీం ప్రవేశ పెట్టారు. పల్లెవెలుగు టౌన్‌బస్‌పాస్ కింద నెలకు రూ.500 చెల్లిస్తే నిజామాబాద్ నగరంలోని 5 కిలోమీటర్‌ల పరిధిలో ఎన్ని సార్లు అయినా ప్రయాణం చేసే అవకాశం కల్పిస్తున్నట్టు అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రయాణికులకు ఆర్థిక భారం తగ్గించేందుకు కొత్తగా "పల్లె వెలుగు టౌన్ బస్ పాస్"కు టీఎస్ఆర్టిసి శ్రీకారం చుట్టింది. మొదటగా కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, నల్లగొండ జిల్లా కేంద్రాల్లో తిరిగే పల్లె వెలుగు బస్సుల్లో ఈ పాస్ ను అమలు చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఈ టౌన్ పాస్ తో ప్రయాణికులు నిజామాబాద్ లో 5 కిలోమీటర్ల పరిధిలో అపరిమిత ప్రయాణానికి నెలకు రూ 800లు అవుతుండగా.. ఆర్టీసీ రూ.500 లకే "పల్లె వెలుగు టౌన్ బస్‌పాస్" అందిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఈ కొత్త టౌన్‌పాస్ నేటి నుంచి (ఈ నెల 18వ తేదీ) నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. "జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులు, చిరువ్యాపారులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. వారి ఆర్థిక భారం తగ్గించేందుకు "పల్లె వెలుగు టౌన్ బస్ పాస్"ను టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. ఈ పాస్‌ను హైదరాబాద్, వరంగల్‌లో మాదిరిగానే ప్రయాణికులు ఆదరించి సంస్థను ప్రోత్సహించాలని ఎమ్‌డీ సజ్జనార్ కోరారు. ఈ బస్‌పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని ఆయన సూచించారు.

మత్స్యపారిశ్రామిక సహకార సంఘం రిజిస్ట్రేషన్‌కు నేడు సమావేశం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో నూతనంగా జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం రిజిస్ట్రేషన్ చేసేందుకు నేడు(18వ తేదీ మంగళవారం) మధ్యాహ్నం 2.00 గంటలకు కామారెడ్డి వీక్లీ మార్కెట్ సమీపంలోని మున్నూరు కాపు సంఘం ఫంక్షన్ హాలులో జిల్లాలోని అన్ని మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులతో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి వరదారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో నూతన జిల్లా మత్స్య సంఘమును రిజిస్ట్రేషన్ చేయు విషయంపై చర్చిస్తామని పేర్కొన్నారు. తాత్కాలిక కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంటారని తెలిపారు. నూతన జిల్లామత్స్య సంఘం రిజిస్ట్రేషన్ చేయుటకు ప్రతిపాదనలు తీసుకునేందుకు చర్చించనున్నట్లు తెలిపారు. అన్ని మత్స్య సంఘాల అధ్యక్షులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం కోరారు.



జిల్లా మత్స్యశాఖాధికారి వరదారెడ్డి

గురుకులాల్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్‌లు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం బాలుర పాఠశాలలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్‌లు ఇస్తున్నట్టు ప్రిన్సిపాల్ పి నారాయణగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ ,6వ, 7వ , 8వ, 9 వ తరగతులల్లో ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ బాలురకు స్పాట్ అడ్మిషన్ ఇస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి గల వారు సంబంధిత ధ్రువీకర సర్టిఫికెట్లు తీసుకొని వచ్చినచో నేరుగా అడ్మిషన్ కల్పిస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా ధ్రువీకరణ సర్టిఫికెట్లు తో వచ్చి ప్రవేశం పొందాలని పేర్కొన్నారు. ఉచిత విద్య, ఉచిత భోజనం , వసతితో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ,యూనిఫామ్స్ (డ్రెస్సులు) కిట్స్ ఇస్తామని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదావకాశాన్ని తమ పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు జిల్లాలోని మైనార్టీ ముస్లింలు, క్రిస్టయన్ మైనార్టీలో తమ పిల్లలను చేర్పించి చదువులకు బాట వేయాలని సూచించారు. ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

శ్రమదానం చేస్తేనే.. ఇంటికి వెళ్లొచ్చు

- మట్టి రోడ్లు.. ఆపై గుంతలమయం



గుంతలో రాళ్లు వేసుకుంటున్న వాహనదారుడు

నవతెలంగాణ-మద్నూర్

భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా గ్రామాలకు రోడ్ల మాత్రం రావడం లేదు. పల్లెవాసులు ఇంటి నుంచి బయటకు వెళ్లాలన్నా, ఇతర గ్రామాల నుంచి సొంతింటికి చేరుకోవాలన్నా.. అష్టకష్టాలు పడాల్సిందే. ఇంటికి వెళ్లాలంటే శ్రమదానం చేయాల్సిందే. డోంగ్లి మండలం హసన్‌టాక్లీ గ్రామానికి వెళ్లే దారి పూర్తిగా గుంతలమయం కావడంతో ఓ వాహనదారుడు తప్పని పరిస్థితుల్లో గుంతల్లో రాళ్లు, మట్టి పోసి కారును తీసుకెళ్లాడు. ఒక్క హసన్‌టాక్లీ కాకుండా మద్నూర్ ఉమ్మడి మండలంలో పలు గ్రామాల రోడ్లు ఇదే విధంగా అధ్వాన్నంగా మారాయని మండల వాసులు ఆరోపిస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రంలో రోడ్లకు మహర్దశ వచ్చిందని, మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు వేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ఊదరగొడుతున్నా.. కానీ క్షేత్రస్థాయిలో కొన్ని గ్రామాల్లో మట్టి రోడ్లు గుంతలమయమైన రోడ్లతో వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పల్లె గ్రామాల రోడ్లకు అభివృద్ధి పరిచి ప్రజల కష్టాలను దూరం చేయాలని పల్లె గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రజాసంక్షేమమే పరమావధి

- పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-భిక్కనూర్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తూ, ప్రజా సంక్షేమం కోసం నూతన పథకాలను ప్రవేశపెడు తుందని విప్ గంపగోవర్ధన్ అన్నారు. మండలంలోని మల్లుపల్లి, భిక్కనూర్ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ప్రారంభించారు. మల్లుపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం, రెడ్డి సంఘ భవనం, గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అలాగే భిక్కనూర్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఫీజ్ ఆఫ్ కాల్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల వారిని ఆదుకుంటూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారిందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, జడ్పిటిసి పద్మా నాగభూషణం గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, మల్లుపల్లి సర్పంచ్ లలితా శంకర్, భిక్నూర్ సర్పంచ్ తునికి వేణు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విప్

బోధనేతర పనులతో ఒత్తిడి

- గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి
- టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్.. ధర్నా

నవతెలంగాణ-కంఠేశ్వర్

'రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు ప్రాధాన్యం ఇస్తూ అధిక సంఖ్యలో సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు ఏర్పాటు చేసింది. ఆరేళ్ల గడిచినా స్వంత భవనాలు నిర్మించలేదు. ఉపాధ్యాయులను తగినంత మందిని నియమించలేదు. ఉన్న ఉపాధ్యాయులపై భారం పడుతున్నది. బోధనేతర పనులతో మానసిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినప్పటికీ సమస్యలను పరిష్కరించక పోవడంతో ఆందోళనా కార్యక్రమాలకు పూనుకున్నామని' తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి డి. సత్యానంద్ తెలిపారు. గురుకులాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ధర్నాచౌక్‌లో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని సొసైటీలో ఏకరూప పరిపాలన అమలు చేయాలని, అన్ని విద్యాలయాలకు స్వంత భవనాలు నిర్మించి మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. టిఎస్ఆర్ఈఐఎస్ఎల్, ఎంజెపిటి బిసిడబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్, విద్యాసంస్థల్లో బోధనా సమయాన్ని అన్ని సొసైటీల మాదిరి ఉదయం 9:00 నుంచి 4:30 వరకుకు మార్చాలని, బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

ప్రిన్సిపాల్ 100 శాతం, జూనియర్ లెక్చరర్, పీజీటీ పోస్టుల్లో 70 శాతం పదోన్నతులు ఇన్ సర్వీసు వారికి ఇవ్వాలని, ప్రతినెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలి డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్ టీచర్లకు, స్టాఫ్ నర్సులకు ప్రమోషన్ చానల్ కల్పించాలని, న్యూ ఫెర్ఫార్మెన్స్ అప్రయిజల్ పాలసీ ఆధారంగా రూల్ 28 అమలును రద్దు చేయాలని, 2007లో రెగ్యులర్ అయిన వారికి నోషనల్ సర్వీసు, పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని పెండింగు బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్‌లను పరిష్కరించలేని పక్షంలో ఆగస్ట్ 5న ఛలో హైదరాబాద్ చేపడతామని తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా కోశాధికారి మల్లేష్, ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, జిల్లా కార్యదర్శులు బాబులు, శ్రీనివాస్ తోపాటు గురుకుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ధర్నాచౌక్‌లో ధర్నా చేపట్టిన గురుకులాల ఉపాధ్యాయులు, టీఎస్‌యూటీఎఫ్ ప్రతినిధులు

ఉద్యానవనాలతో మానసికోల్లాసం

- పనులు పరిశీలించిన స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



పనులు పరిశీలిస్తున్న స్పీకర్, అధికారులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్ (బాన్సువాడ)

'పని ఒత్తిడి, తదితర సమస్యలతో ప్రజలు మానసిక ఉల్లాసానికి దూరమవుతున్నారు. వివిధ రుగ్మతులకు పకృతే ప్రథమ చికిత్స. అందుకే ఉద్యానవనాలను ఏర్పాటు చేస్తున్నాం. వీటిలో సేద దీరితే మానసిక ఉల్లాసం కలుగుతుందని' స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని కల్కి చెరువు వద్ద ఏర్పాటు చేసిన ఉద్యానవనం పనులను స్పీకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాన్సువాడ పట్టణం బ్యూటిఫికేషన్ లో భాగంగా స్థానిక కల్కి చెరువు వద్ద నాలుగు కోట్ల రూపాయలతో మల్టీజోన్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళలకు, వృద్ధులకు, పిల్లలకు ప్రత్యేకంగా ఉద్యానవనంలో ఏర్పాట్లు చేశామన్నారు. ఉద్యానవనం ఏర్పాటుతో పట్టణ ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ పార్క్ నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షుడు డి అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, సొసైటీ చైర్మన్ కృష్ణా రెడ్డి, ఎఎంసి చైర్మన్ నెర్రె నర్సింహులు, మున్సిపల్ కమీషనర్ రమేశ్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలే

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-వేల్పూర్

పంట పొలాల్లో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని బీజేపీ యత్నిస్తుందని, ఇప్పుడు వస్తున్న 24 గంటల ఉచిత కరెంట్ వద్దని సాగుకు మూడు గంటల కరెంట్ సరిపోతదని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని.. కావున రైతులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పాలని కోరారు. తెలంగాణ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా.. కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు బాల్కొండ నియోజకవర్గం వేల్పూరు రైతు వేదిక వద్ద సోమవారం నిర్వహించిన నిరసన సభలో రైతులతో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అభిప్రాయాలు వెల్లడిం చారు.

వేల్పూర్ రైతు చిన్నారెడ్డి మాట్లాడుతూ... అమెరికాలో ప్రశ్న అడిగిన వారే.. గంటకు ఎకరం ఎట్లా పారుతదని రేవంత్ రెడ్డిని ఒక్కటి పీకాల్సింది. మన మేమైన జర్మనీ, ఇజ్రాయెల్ టెక్నాలజీ వాడుతున్నమా అని ప్రశ్నించారు.

రైతు సత్య గంగయ్య మాట్లాడుతూ.. 25 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్న 4 గంటల్లో కూడా ఎకరం పారదు. గతంలో కాంగ్రెస్ పొద్దున, మధ్యాహ్నం, రాత్రి రెండు గంటల చొప్పున కరెంట్ ఇచ్చేది, పంటలు ఎండి పోయేవి. ఇప్పుడు కేసిఆర్ 24 గంటలు కరెంట్ ఇస్తున్నడు, పంటలు మంచిగ పండుతున్నాయి.



మాట్లాడుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

కిడ్నాప్ కేసులో ఒకరిపై లైంగికదాడి, అట్రాసిటీ కేసు నమోదు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలో ఈ నెల 5వ తేదీన అదృశ్యమైన మహిళ కేసులో పోలీసులు దర్యాప్తు చేయగా ఒక వ్యక్తిని అరెస్టు చేసి పూర్తి విచారణ చేసి ఆ వ్యక్తిపై అత్యాచారం, అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజారెడ్డి సోమవారం తెలిపారు.

రివర్స్ పంపింగ్‌కు బ్రేక్

- 10 రోజుల్లో ఎస్సారెస్పీలో నింపింది 2.6 టీఎంసీలు
- సీఎం కార్యాలయ ఆదేశాలతో కాళేశ్వరం నీటి పంపింగ్ నిలిపివేత



నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కాళేశ్వరం జలాలను రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎత్తిపోస్తున్న ముప్కాల్ పంప్‌హౌస్ మోటార్లు ఆపివేశారు. సీఎం కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల నేపథ్యంలో సోమవారం పంపింగ్ నిలిపివేశారు. ఈ నెల 7వ తేదీన లాంఛనంగా కాళేశ్వరం జలాలను ముప్కాల్ పంప్‌హౌస్ ద్వారా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు స్పీకర్ పోచారం జిల్లా నేతలు ప్రారంభించారు. కాగా ఈ పది రోజుల్లో పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్‌లోకి 2.6 టీఎంసీల నీటిని ఎత్తిపోసినట్టు పంప్‌హౌస్ అధికారులు తెలిపారు.

వివరాలు మెయిన్‌లో..

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD
ABR No. 88 of 2023

Between:
Sanghavi Chit Fund Pvt. Ltd. Nizamabad represented by its Branch Foreman Mr. V.Yogesh
...Disputant

And

R.Suman and others
..Opponents

To
Opp.No.1 R.Suman S/o. Ramulu, age 42 years, Occ: Business, H.NO. 6-15-303, Adarsh Nagar, Nizamabad.
Opp. No.2 D.Prasad S/o. Yugandhar, age 35 years, Occ: Police Constable. 664, H.No.6-17-46, Ambedkar Colony. Nizamabad.
Opp.No.3 D.Srikanth S/o. Gangadhar, age 39 years, Occ: Police Constable-673. H.No.6-13-100/1, Namdevwada, Nizamabad.
Opp.No.4 M.Ganga Reddy S/o. Vittal Reddy, age 45 years, Occ: School Asst.H.No. 6-2-160. Subhash Nagar, Nizamabad.
Opp.No.5 D.Satyanarayana S/o. Narsaiah, age 57 years, Occ: Telecom Technnician, R/o. H. No.1-121/40, RTC Colony, Mubarak Nagar, Nizamabad.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 26.07.2023 at 11.00 A.M. You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits/Arbitrator //

Sd/-
Deputy Registrar
of Chits/Arbitrator,
Kavitha Complex, Nizamabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD
ABR No. 89 of 2023

Between:
Sanghavi Chit Fund Pvt. Ltd. Nizamabad represented by its Branch Foreman Mr. V. Yogesh
...Disputant

And

Ch.Srilatha and others
...Opponents

To
Opp.No.1 Ch.Srilatha W/o. Lenin Babu, age 44 years. Occ: House wife, H.NO. 1-51/24/3/A, Bank Colony. Arya Nagar, Nizamabad.
Opp.No.2 R.Namdev S/o.Shankar, age 38 years, Occ: S.G.Teacher, H.No.3-97, Vill: Nachu pally, Mdl: Nasrullabad, Dist: Kamareddy.
Opp.No.3 T.Kishan S/o. Dasharatham, age 54 years, Occ: School Asst. H.No.10-14-1825/1, Seetharam Nagar Colony. Varni Road, Nizamabad.
Opp.No.4 G.Lingam S/o. Narsaiah, age 45 years, Occ: Business, H.No.3-10-176/1,Surya Nagar, Nizamabad.
Opp.No.6 Ch.Lenin Babu S/o. Narotham, age 48 years, Occ: Business, H.NO.1-51/24/3/A, Bank Colony. Arya Nagar, Nizamabad.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 26.07.2023 at 11.00 A.M. You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits/Arbitrator //

Sd/-
Deputy Registrar
of Chits/Arbitrator,
Kavitha Complex, Nizamabad.

ఐటిఐలో ప్రవేశాలకు రెండో దశ అడ్మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామ శివారులోగల కమ్మర్ పల్లి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో రెండో దశ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, నిర్మల్ జిల్లా కన్వీనర్ కే. శాంతారాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు పదోతరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులకు సీట్ల కేటాయింపు సమాచారాన్ని ఎస్ఎంఎస్ ద్వారా అందజేస్తామని ఆయన తెలిపారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి www.iti.telangana.gov.in వెబ్ సైట్ లో ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సెల్‌ఫోన్ అందజేత



నవతెలంగాణ-భీంగల్

భీంగల్ పట్టణకేంద్రంలోని నందిగల్లికి చెందిన గుండెల విజయ సోమవారం జరిగే సంతకు వెళ్లి సరుకులు కొంటున్నప్పుడు ఆమె సెల్‌ఫోన్‌ను దొంగలించారు. వెంటనే బ్యాగులో చూసేసరికి ఫోన్ లేకపోవడంతో తన భర్త హరికృష్ణతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన కానిస్టేబుల్స్ రాజేందర్, దయానంద్, వెంకటేష్‌లు చాకచాక్యంగా వ్యవహరించి సాంకేతికత ఆధారంగా ట్రాక్ చేసి లొకేషన్‌ను అన్వేషించగా మార్కెట్‌లోనే ఉన్నట్లు గ్రహించి అక్కడికి వెళ్లారు. దొంగతనం చేసిన వ్యక్తి అక్కడేగల బైక్‌పై ఫోన్ ఉంచి పరారైనట్లు గుర్తించి దానిని స్వాధీనం చేసుకున్నారు. విజయకు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఈసందర్భంగా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

- ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- కేసిఆర్ ఇచ్చే నీళ్లు, కరెంట్ ఒక్క బీఆర్ఎస్ రైతుల పొలాల్లోకే పోవు
- ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి

నవతెలంగాణ- మోపాల్/కమ్మర్‌పల్లి/ఏర్గట్ల/మోర్తాడ్/ముప్కాల్

రైతులకు మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ నేతల మాటలు రైతులను అవమానించడమేనని, బీఆర్ఎస్ పార్టీ మూడు పంటలు కావాలా కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు కావాలా రైతులు ఆలోచించాలి రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ గారు అన్నారు. మండలంలోని రైతు వేదిక వద్ద నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని రైతులు, ప్రజాప్రతినిధులతో రైతులకు మూడు గంటల కరెంట్ చాలన్న వ్యాఖ్యలపై నిరసనలో ఎమ్మెల్యేతోపాటు జిల్లా యువ నాయకులు జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలులో వోల్టేజ్ ఇవ్వడంతో కరెంటు లేక రాత్రింబవళ్లు పొలాలకు వెళ్లి పాముకాటుకు, విద్యుత్ ఘాతానికి గురై ఎందరో రైతులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ రైతుల కోసం 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రధానమంత్రి అయితే రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రానికి అనేక నిధులు సమకూర్చుకోవచ్చని అన్నారు. ఇప్పుడు కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో పెన్షన్ 4000 పెంచి మాట్లాడాలని, ఇక్కడ అధికారం కోసం 4000 ఇస్తామని చెప్పడం సిగ్గుచేటుని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పిటిసిలు, సొసైటీ చైర్మన్లు సొసైటీ డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



మోపాల్ :మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ఏర్గట్ల:రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మండలకేంద్రంలోని రైతువేదిక, గుమ్మిర్యాల్ లోని రైతు వేదికల వద్ద బీఆర్ఎస్ నాయకులు,రైతులు నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూర్ణానందం, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్ మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయం కోసం ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం ప్రతి ఏటా 12 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జక్కని మధుసూదన్,సర్పంచ్ భాను ప్రసాద్, కోఆప్షన్ సభ్యుడు అష్రాఫ్, రైతుబంధు మండలాధ్యక్షుడు సున్నపు అంజయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



ఏర్గట్లలో..

మోర్తాడ్:తెలంగాణ రైతులందరికీ 24 గంటల ఉచిత కరెంట్ అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనకు తక్షణమే రైతులందరికీ క్షమాపణ చెప్పాలని మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రైతు వేదికలో రైతు సమావేశం ఏర్పాటుచేశారు. బహిరంగంగా రైతులకు క్షమాపణ చెప్పా తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పిటిసి రవి, సర్పంచ్ ధరణి, పార్టీ మండల అధ్యక్షుడు ఏలియా, రైతు నాయకులు పాల్గొన్నారు.

ముప్కాల్:కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమైన మూడు గంటల కరెంటు కావాలా.. కేసీఆర్ సిద్ధాంతం మూడు పంటల కావాలా.. అంటూ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం మండలంలోని రెంజర్ల రైతు వేదికొ వద్ద ట్ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాక్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ వెంకటరెడ్డి, జడ్పిటిసి సభ్యులు బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగంపేట్ ముత్తెన్న, రెంజర్ల సొసైటీ అధ్యక్షులు కోమటిశెట్టి గంగాధర్, గ్రామ క్లస్టర్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నిమ్మల నర్సయ్య, వెంచిర్యాల సర్పంచ్ మట్ట సందీప్, రెంజర్ల ఉప సర్పంచ్ మగ్గిడి మోహన్ రెడ్డి, క్లస్టర్ పరిధిలోని రైతులు పాల్గొన్నారు..

కమ్మర్‌పల్లి : కేసిఆర్ ఇచ్చే నీళ్లు,కరెంట్ ఒక్క బీఆర్ఎస్ రైతుల పొలాల్లోకే పోవని, రైతులందరి ప్రయోజనాల కోసమే ఆలోచించే వ్యక్తి కేసిఆర్ అని ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కమ్మర్ పల్లి క్లస్టర్ పరిధిలోని కమ్మర్‌పల్లి, హసాకొత్తూర్ రైతులతో సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముక్కు నేలకు రాసి తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం స్వామి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు పెరుమండ్ల రాజా గౌడ్, రైతు విభాగం మండల అధ్యక్షుడు బద్దం రాజశేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలావత్ ప్రకాష్, మాజీ ఎంపీపీ అంజమ్మ పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి : మాట్లాడుతున్న ఎంపీపీ గౌతమి

న్యాయవాదులకు సన్మానం



నవతెలంగాణ ఆర్మూర్

అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయవాదులు ప్రభుత్వ న్యాయవాది ఎంకే నరేందర్, ఆర్మూర్‌లో మొట్టమొదటి న్యాయవాద జంట మాజీ ప్రభుత్వ న్యాయవాది ఖాందేష్ శ్రీనివాస్, సంగీతా దంపతులకు, సీనియర్ న్యాయవాదులు చిల్కా కిష్టయ్య అమితాబ్ కిరాడ్, సవిత చక్రు, లింబాద్రి గౌడ్‌లకు శాలువా పూలమాలలతో మెమొంటోలతో సోమవారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని స్థానిక విద్య హైస్కూల్లో రోటరీ అధ్యక్షులు పట్వారి గోపికృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖ న్యాయవాదులు ఏం. కే నరేందర్, అమితాబ్ కిరాడ్, చిల్కా కిష్టయ్య, ఖాందేశ్ శ్రీనివాస్, ఖాందేశ్ సంగీత ,సవిత, లింబద్రి గౌడ్, పూలమాల శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విద్య గోపి కృష్ణ మాట్లాడుతూ భారత దేశంలో న్యాయవ్యవస్థను కాపాడే న్యాయమూర్తులుగా దేశంలో తప్పు చేసిన వారికి శిక్ష పడేలా చేసే వారు దేశ రక్షణగా నిలుస్తారని, అందరికీ ఆదర్శం అని అన్నారు. రోటరీ క్లబ్ సేవలు నేటి సమాజానికి ఆదర్శమని న్యాయవాదులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి పట్వారి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ, ప్రాజెక్ట్ చైర్మన్ గోనె శ్రీధర్, రోటరీ మాజీ డిస్టిక్ క్యాషియర్ కాంతి గంగారెడ్డి, రోటరీ మాజీ అధ్యక్షులు పుష్కరావు, రాజ్ కుమార్ అగర్వాల్, గంగా మోహన్ చక్రు, లింగ గౌడ్, విద్య ప్రవీణ్ పవార్, రాంప్రసాద్ , ఖాందేశ్ సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ నిధుల ప్రొసీడింగ్ కాపీలు అందజేత

నవతెలంగాణ-ముప్కాల్

బాల్కొండ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు, మండలాల్లోని ఆయా గ్రామాల అభివృద్ధి పనుల కోరకు నిధులు మంజూరు చేసినట్లు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున రెడ్డి ప్రొసీడింగ్ కాపీలను సోమవారం అందజేశారు. ముప్కాల్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ నిర్మానానికి రూ.4.50 లక్షలు, ఆర్యవైశ్య సంఘ భవనం ప్రహరి గోడ నిర్మాణానికి రూ.4.50 లక్షలు, మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని గంగపుత్ర సంఘ భవనం నిర్మాణానికి రూ.4 లక్షలు మంజూరు చేశారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, ముప్కాల్ మండల బీజేపీ అధ్యక్షులు గిరి స్వామి, బర్కుంట సాగర్, బీజేవైయం మండల అధ్యక్షులు చిల్కా దినేష్ పాల్గొన్నారు.

మెడికో విద్యార్థిని ఆత్మహత్యాత్నం

- వరుస ఘటనలపై విచారణ చేయాలి :పీడీఎస్‌యూ, పీవైఎల్

నవతెలంగాణ-నిజామాబాద్/నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ మెడికల్ కళాశాల విద్యార్థి ఆదివారం ఆత్మహత్యా యత్నం చేసుకుంది. ఆదివారం కళాశాలలో నిర్వహించిన బోనాల కార్యక్రమం సందర్భంగా విద్యార్థుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో మనస్థాపానికి గురైన రెండిసంవత్సరం విద్యార్థిని పారాసిటమోల్ మాత్రలు మింగింది. గమనించిన విద్యార్థులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆమెకు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

నిజామాబాద్ సిటీ:నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వరుస ఆత్మహత్యలపై ప్రభుత్వం విచారణ కమిటీని నియమించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో తరచుగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వాటి నివారణలో అధికారులు విఫలం అయ్యారని అన్నారు కాలేజ్ ప్రిన్సిపాల్ రెగ్యులర్‌గా కాలేజీ ని, హాస్టల్స్ ను పర్యవేక్షించాలని కోరారు. విద్యార్థుల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పట్టించుకోవాలని, ఆత్మహత్యలపై ప్రభుత్వం విచారణ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు మనోజ్, భాస్కర్, దేవిక, సునీల్, సాయిలు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మిట్టపల్లిలో పలు ఇళ్లలో చోరీ

లక్షల రూపాయల వెండి, బంగారం, భూమి పాట్ట పుస్తకాలు, టీవీలు చోరీ,



నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మిట్టాపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు నాలుగు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. మరికొందరి ఇళ్ళ తాళాలు ధ్వంసం చేశారు. నాలుగు రోజుల క్రితమే రేణుక ఎల్లమ్మ తల్లి, మురళికృష్ణ ఆలయాల్లో దొంగలు బీభత్సవం సృష్టించిన విషయం మరిచిపోక ఉందే ఒకే సారి గ్రామంలో ఇళ్లలో చోరీ జరగడంతో గ్రామీణ ప్రాంతా ప్రజలు భయాందోళన చెందుతున్నారు. చోరీ జరిగిన విషయం తెలుసుకుని సీఐ కృష్ణ ఘటన స్థలాన్ని సందర్శించి బాధితుల వివరాలు సేకరించారు. గ్రామానికి చెందిన వీఆర్ఏ సురేష్ ఇంటి తాళాలు ధ్వంసం చేసి బీరువాలోని 1.50 లక్షల రూపాయల నగదు తులం బంగారు కమ్మలు, రెండు తులాల వెండి ఆభరణాలు, గ్రామానికి చెందిన బెడిద చిన్నరాజన్న ఇంట్లో చొరబడి 10 తులాల వెండి పట్టీలు, 3 వేల నగదు ఎత్తుకెళలటంతో పాటు నడ్పి రాజన్న ఇంట్లో దొంగలు బీరువాను ధ్వంసం చేసి 40 వేల నగదు బంగారు ఉంగరాలు, వెండి బ్రాస్లెట్, ఎల్ఎస్ఈడీ టీవీ, చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు. భూమి తాలూకు పట్టా పాస్ పుస్తకాలను కూడా చోరీ గుర్తు తెలియని వ్యక్తులు త మీ వెంట తిసుకుని వేళ్ళినట్లు బాధితులు తెలిపారు. గ్రామానికి చెందిన మాసిపెద్ది స్కూల్ రాజన్న, నడిపి రాజన్న, చిల్ల నడ్పి గంగారాం ఇళ్లను కూడా దొంగలు చోరీ చేయడానికి తాళాలు ధ్వంసం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ కృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సీఐ మాట్లాడుతూ రాత్రి వేళల్లో యువత గస్తీ నిర్వహించాలని గ్రామంలో అన్ని వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సిఐ పిలుపునిచ్చారు.చోరీల నివారణకు పోలీసులకు గ్రామస్తులు సహకరించాలని సిఐ ప్రజలను కోరారు.

మానవతసదన్‌ను సందర్శించిన ఎస్ఈ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలోని మానవతాసదన్‌ను ట్రాన్స్‌కో ఎస్ఈ రవీందర్ కుటుంబసభ్యులు సోమవారం సందర్శించారు. విద్యార్థులతో రెండు గంటల పాటు గడిపి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలకు దుప్పట్లు, రాత పుస్తకాలు, అరటిపండ్లు, పెన్నులను ఎస్ఈ అందించారు. మంచిగా చదువుకుంటే ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎరుగవచ్చున్నారు. ఎస్ఈ వెంట ఎఈ సాయిలు,సదన్ కెర్ టేకోవర్ అందే రమేష్ ఉన్నారు.

చెత్తను సేకరించిన సర్పంచులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/డిచ్‌పల్లి

మండలంలోని మనోహరాబాద్ గ్రామంలో చెత్త పేరుకు పోవడంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాక్టర్ ద్వారా సర్పంచ్ రోడ్డ గంగాధర్ సేకరించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కారణంగా చెత్త సేకరణ చేసినట్లు సర్పంచ్ తెలిపారు. మనోరబాద్ గ్రామంలో ప్రజల నుంచి చెత్త గురించి ఫిర్యాదు రావడంతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఉద్దేశంతో చెత్తను సేకరించినట్లు సర్పంచ్ చెప్పారు.



జక్రాన్‌పల్లి : చెత్తసేకరిస్తున్న సర్పంచ్



డిచ్‌పల్లి :మల్లాపూర్‌లో..

డిచ్‌పల్లి:తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న దృశ్య గ్రామంలో ఎక్కడబడితే అక్కడ చెత్తచెదారం పేరుకుపోవడం, వర్షాలకు రహదారిపై మట్టి ఎండిపోవడంతో గత్యంతరం లేక ఇందల్ వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామ సర్పంచ్ లోలం సత్యనారాయణ తన ట్రాక్టర్‌తో గ్రామంలోని పలు వీధుల్లోని రోడ్లపైగల మట్టిని తొలగించారు. పలువురు ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు.

కమ్యూనిటీ భవనాలకు ప్రొసీడింగ్ కాపీలు అందజేత



ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని మాల మాదిగ కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి మంజూరైన ప్రొసిడింగ్ కాపీలను ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సోమవారం అందజేశారు. జక్రాన్‌పల్లి గ్రామ ఎస్సీ మాదిగ కుల సంఘ భవన నిర్మాణానికి 25 లక్షలు, ఎస్సీ మాల కుల సంఘ భవన నిర్మాణానికి 25లక్షల ప్రొసీడింగ్ కాపీలను సంఘ సభ్యులకు అందజేశారు కార్యక్రమంలో సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్, ఎంపీపీ కుంచాల విమల రాజు ,ఎంపీటీసీ లు మరియా సతీష్, గడ్డం గంగారెడ్డి , అర్గుల్ సింగిల్ విండో చైర్మన్ అర్మూర్ గంగారెడ్డి, మండల కో ఆప్షన్ అక్బర్ ఖాన్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నట్ట భోజన్న, మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, కుల సంఘ పెద్ద మనుషులు పాల్గొన్నారు.

నేడు 'దళిత రత్న' సేవా పథకాలు అందజేత

నవతెలంగాణ-ముప్కాల్

టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని మణికంఠ గార్డెన్ లో 'దళిత రత్న' సేవా పథకాలతో మండల ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్నట్లు టీఎమ్మార్పీఎస్ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులతో పాటు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులను గౌరవించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలి

- ఐద్వా మహిళా సంఘం
- నిత్యావసర ధరలపై నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర ధరలవల్ల కూరగాయలు కొనుక్కోలేక పోతున్నామని, తినలేకపోతున్నామని, వెంటనే ధరలు తగ్గించాలని ఐద్వా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత అన్నారు. ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో సోమవారం గంజ్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కనీసం కూరగాయలతోనే పిడికెడు మెతుకులు తిందామంటే కూరగాయలు కూడా కొనలేని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు, మహిళలు

రైతులకు గిట్టుబాటు ధరలు ఇస్తే రైతులకు రుణమాఫీలు చేస్తే నిత్యావసర ధరలు తగ్గే అవకాశాలు ఉంటాయని తెలిపారు. జీఎస్టీ పేరుమీద ప్రజలను ఆకలి చావులకు గురి చేస్తున్న ప్రభుత్వాలు నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని ధరలను తగించా లన్నారు. లేదంటే ఆందోళన కార్యక్ర మాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్ర మంలో జిల్లా నాయకులు రజియా, లావణ్య, నగర నాయ కులు కళావతి, సుబ్బలక్ష్మి, నీలిమ, కళ, మంజుల, మహిళలు పాల్గొన్నారు.

ఏఐసీసీ సెక్రెటరీని కలిసిన నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్/మోపాల్

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్‌తో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య నాయకులు సోమవారం సమావేశమయ్యారు. పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, పిసిసి ప్రధాన కార్యదర్శులు గడుగు గంగాధర్, నగేష్ రెడ్డి, రూరల్ ఇంచార్జి భూపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అరికెల నర్సారెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, మాజీ వాక్ఫ్ బోర్డ్ చైర్మన్ జావిద్ అక్రమ్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పా గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీరడి భాగ్య, సేవాదల్ అధ్యక్షులు సంతోష్, మైనారిటీ అధ్యక్షులు ఇర్ఫాన్ అలీ, ఎస్సీ అధ్యక్షులు లింగం, బీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్ పాల్గొన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న పరిస్థితులపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపారు.



కంఠేశ్వర్ :ఏఐసీసీ సెక్రెటరీతో జిల్లా నాయకులు



మోపాల్: ఏఐసీసీ సెక్రెటరీతో రూరల్‌నియోజకవర్గ నాయకులు

మోపాల్ : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గనాయకులు ఏఐసీసీ సెక్రెటరీ కృష్ణ కాంత్ నీ మర్యాదపూర్వకంగా కలిశారు. కిసాన్‌ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి ఆయనను శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం నాయకులందరం కలిసే ఉన్నామని, కొందరు లేనిపోని నిందలు వేస్తున్నారు తప్ప తామ మధ్య ఎటువంటి వర్గ విభేదాలు లేవని అన్నారు. ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ భూపతిరెడ్డి, నగేష్ రెడ్డి, శేఖర్ గౌడ్, తహర్బిన్ తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని దుప్యాతాండ గ్రామ వాసి ప్రమాదానికి గురైన భానోత్ విష్ణువర్ధన్ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో తెలంగాణ ఆర్టీసీ చైర్మెన్, రురల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సోమవారం 3 లక్షల 50 వేల ఎల్ఓసిని సోమవారం అందజేశారని ఆల్ ఇండియా బంజారా సేవాసంగం మండల అధ్యక్షుడు మాలోత్ మహేందర్ తెలిపారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఆకుల తిరుమల్, దుప్య తాండ బీఆర్ఎస్ అధ్యక్షుడు మోహన్ నాయక్ పాల్గొన్నారు.



ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

అంబేద్కర్ విగ్రహానికి జీపీ కార్మికుల వినతి

నవతెలంగాణ -విలేకరులు

ధర్పల్లి :జీపీ కార్మికుల సమ్మె 12వ రోజుకు చేరుకున్న సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. రాజ్యాంగంలో కార్మికుడికి సమ్మె హక్కు కల్పించారని, తమ హక్కును కాలరాసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మోపాలా సాయిరెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు కనువిప్పు కలిగే విధంగా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. ఎంపీడీవో ఆఫీస్ నుండి కార్మికులు ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జీపి కార్మికుల మండల అధ్యక్షుడు ఆశన్న,కార్యదర్శి విలాస్, సంతోష్ రఘు, సాయిలు, సాయవ్వ, భోజన, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు,

జక్రాన్‌పల్లి :జీపీ కారిమ్మకుల సమ్మె 12వ సందర్భంగా కార్మిక అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ మండల జేఏసీ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్ష, కార్యదర్శులు సవీన్, భానుచందర్ మాట్లాడుతూ..కనీస వేతనాలు 19వేలు ఇవ్వాలని, పది లక్షల బీమా కట్టాలని, 8 గంటల పని విధానం కొనసాగించాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఎంపీడీవో జక్రాన్ పల్లి కార్యాలయం వద్ద దీక్షలో జేఏసీ నాయకులు సొప్పరి గంగాధర్, చింతలూరు సాయన్న, గోపి, బండి సాయన్న, మురళి, యాటకర్లశ్రీనివాస్ సుభాష్ , యుసెఫ్, భోజమ్మ, సర్వర్ లక్ష్మి నాగమణి, రాజన్న పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లిలో..



ధర్పల్లి : వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఆర్మూర్ :గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని, గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలని జేఏసీ నాయకులు సిఐటియు మండల కార్యదర్శి కోతాడి ఎల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ ఎంపీడీవో కార్యాలయం వద్ద దీక్షలో సిఐటియు, ఐఎఫ్టియు నాయకులు పోసాని, లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

అభినందన సభను విజయవంతం చేయాలి

బహుజన విద్యావంతుల వేదిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నేడు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్, డాక్టర్ ఆర్. లింబాద్రి అభినందన సభను విజయవంతం చేయాలని బహుజన విద్యావంతుల వేదిక. ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి సారి సిరికొండ మండలం రావుట్ల స్వగ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా రావుట్ల గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అభినందన సభను విజయవంతం చేయాలని బహుజన విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు యాట ప్రతాప్, ప్రధాన కార్యదర్శి కె సురేష్, కోశాధికారి మహ్మద్ ఇబ్రహీం,ఉపాధ్యక్షులు అబ్దుల్ హకీమ్ తెలిపారు.

18 నుంచి అఖండ హరినామ సప్త

- ఆలయ మాజీ చైర్మన్ నరసింహులు గౌడ్ వెల్లడి

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో అధిక మాసం సందర్భంగా ఈనెల 18 నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు ఆలయ ఆవరణంలో అఖండ హరినామ సప్త చేపడుతున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నర్సింలు గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.

23న కామారెడ్డిలో జాబ్‌మేళా

- పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ యువతీ, యువకుల కోసం మెగా జాబ్‌మేళా నిర్వహించే పోస్టర్‌లను ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ తనయుడు రాష్ట్ర నాయకులు గంప శశాంక్, ప్రజాప్రతినిధులు సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 23న ఉదయం 9గంటల నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, సర్పంచ్ అంజలి, ఉపసర్పంచ్ శ్రీకాంత్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మధుసూదన్‌రావ్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె ఉధృతం చేస్తాం

- జీపీ కార్మికుల అల్టిమేటం
- 12రోజులైనా స్పందించకపోడంతో ఆగ్రహం
- సీఐటీయూ ఆధ్వర్యంలో పలుచోట్ల భిక్షాటన, రాస్తారోకోలు


లింగంపేట్ : రాస్తారోకో చేస్తున్న జీపీ కార్మికులు


ఎడపల్లి : కార్మికుల భిక్షాటన

నవతెలంగాణ-విలేకరుల బృందం

ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని జీపీ కార్మికులు స్పష్టం చేశారు. జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలు మండల కేంద్రాల్లో కార్మికులు భిక్షాటన చేసిన తమ నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ పిలుపుమేరకు పలుచోట్ల సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు.

ఎడపల్లి : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ధర్నా చౌక్ వద్ద సమ్మె కొనసాగుతోంది. సమ్మె శిబిరాన్ని ఆశావర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు, రాష్ట్ర నాయకురాలు ఏనుగు రాజమణి సందర్శించి మద్దతు పలికారు. అనంతరం ఆమె తన వంతు సాయంగా బిక్షాటన రూపంలో నగదును అందజేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లాల జేఏసీ కన్వీనర్ జంగం గంగాధర్, కో కన్వీనర్ పాండు, కుంట సంతోష్, రాజు గారి శ్రీనివాస్ పద్మ, అబ్బవ్వ ప్రవీణ్, లింగం, సాయిలు, లింగయ్య, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

పిట్లం : మండల కేంద్రంలో 12 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు బిక్షాటన చేశారు. ఎంపీడీవో కార్యాలయం ముందుగల సమ్మె శిబిరం నుంచి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాలో గల పలు వ్యాపార సంస్థల నుంచి బిక్షాటన సేకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. న్యాయపరమైన తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు కొండ సుభాష్, పత్తి బాలమని, నర్సమ్మ, పత్తి సుశీల, ఎన్.సాయిలు, ఆరేటి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్ని : గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి మానుకోవాలని సీఐటీయూ కార్యదర్శి నన్నేసాబ్ డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ పిలుపుమేరకు వర్ని, రుద్రూర్ మండల కేంద్రాల్లో రాస్తారోకోలు చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుండా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం సిగ్గుచేటని మండిపడ్డారు. లేకపోతే సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సాయిలు, సాయిచరణ్, పోశెట్టి, నాగయ్య శంకర్, కృష్ణ, గంగారం, నర్సింలు, వహీద్, సాయవ్వ నీలా, రాజవ్వ, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా కోటగిరి పొతంగల్ ప్రధాన రహదారిపై జీపీ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలని లేనియెడల సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు యేశాల గంగాధర్ తెలిపారు.

లింగంపేట్ : తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎల్లారెడ్డి కామారెడ్డి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ టౌన్ : బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జీపీ కార్మికులు సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జే.శంకర్‌గౌడ్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ వర్కర్లు తమ ప్రాణాలను పణంగా పెట్టి కరోనాకాలంలో ప్రజలకు సేవ చేశారని నిరంతరం ప్రభుత్వం తరఫున సేవలు చేస్తున్నారని అన్నారు. సోమవారానికి 12 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు గోవింద్ సాగర్, రేఖ గౌతం, రాజు, శంకర్, రాములు, సాయిలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెను చేపట్టారు. కార్యక్రమంలో కార్మికులు సంతోష్, నర్సింహారెడ్డి, గంగారాములు, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.


పిట్లంలో భిక్షాటన..


కోటగిరిలో రాస్తారోకో..



బోధన్‌టౌన్ : అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని బాపునగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులుగా నియామకమైన ఈరెంటి లింగం సోమవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్లో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతమును మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.


రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం

జంగమ అర్చక సంఘం అభివృద్ధికి కృషి చేయాలి


పంపిణీ చేసిన పుస్తకాలతో జంగములు

నవతెలంగాణ-రాజంపేట్

జంగం అర్చక సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్క జంగమ అర్చకుడు కృషి చేయాలని జంగమ అర్చక జిల్లా అధ్యక్షులు జంగం అవినాష్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఓంకారేశ్వర స్వామి దేవస్థానంలో అర్చక సంఘం సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జంగం అర్చక సమాజాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి, అర్చకుల సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలో చర్చించారు. అనంతరం జంగం శంకరప్ప జ్ఞాపకార్థం ఆయన కుమారులు సంతోష్‌కుమార్, నాగభూషణం, గాంధారి వాస్తవ్యులు అర్చకులకు వైదిక ప్రయోగ రత్న పుస్తకాలు బహుకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, కోశాధికారి ప్రసాద్, జంగమ అర్చక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేజ్‌వీల్ టాక్టర్లను బీటీ రోడ్డుపై తిప్పితే సీజ్ చేస్తాం

నవతెలంగాణ-రామారెడ్డి

కేజ్‌వీల్ ట్రాక్టర్లను బీటీ రోడ్లపై తిప్పితే సీజ్ చేస్తామని ఎస్సై అనిల్ అన్నారు. సోమవారం ట్రాక్టర్ యజమానులతో పోలీస్ స్టేషన్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల రవాణా కోసం, కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లను నిర్మిస్తుందని, అలాంటి రోడ్లను పాడు చేయకుండా, కేజ్‌వీల్ ట్రాక్టర్ యజమానులు బీటీ రోడ్లు కాపాడేందుకు, కేజ్‌వీల్ ట్రాక్టర్లను తిప్పవద్దని సూచించారు. కార్యక్రమంలో ట్రాక్టర్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవ దేవస్థానం మాజీ చైర్మన్‌కు పరామర్శ

నవతెలంగాణ-రామారెడ్డి

శ్రీ కాలభైరవ స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతుండగా ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పోసానిపేట సర్పంచ్ గిరెడ్డి మహేందర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు.

బీఆర్ఎస్‌లో చేరిన సాతేల్లి సర్పంచ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలంలోని సాతేల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ సంగమేశ్వర్ సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. సంగమేశ్వర్‌కు స్థానిక ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

20వ రోజుకు రిలే దీక్ష

నవతెలంగాణ-రెంజల్

పంట పొలాలకు వెళ్లే రోడ్ల మరమ్మతుల కోసం మండల కేంద్రంలో రైతులు చేపట్టిన రిలే దీక్ష సోమవారం 20వ రోజుకు చేరుకుంది. కాగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆర్మూర్ గంగాధర్ (లడ్డు) ఆధ్వర్యంలో సంఘం నాయకులు దీక్షలో పాల్గొన్నారు.

సాటాపూర్‌లో సీఎం సహాయనిధి చెక్కులు అందజేత


చెక్కు అందజేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ వికార్ పాషా ఆధ్వర్యంలో సోమవారం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు హాజీఖాన్, సొసైటీ డైరెక్టర్ సాయిలు, గ్రామ అధ్యక్షులు భూమేష్, కే. సాయిలు, సంతోష్, నరేష్, గంగా తదితరులు పాల్గొన్నారు.

బూత్ అధ్యక్షుడికి పరామర్శ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షుడు దర్శనం పోశెట్టి తండ్రి సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేక సంతోష్, ఎడపల్లి మండల అధ్యక్షులు కమలాకర్, రెంజల్ మండల ఉపాధ్యక్షులు గోపికృష్ణ, పోశెట్టి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నికాల్‌పూర్‌కు బస్సు పునఃప్రారంభం



ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామస్తులు

నవతెలంగాణ-నందిపేట్(డొంకేశ్వర్)

డొంకేశ్వర్ మండలంలోని నికాల్‌పూర్ గ్రామానికి ఆర్టీసీ అధికారులు సోమవారం బస్సును పునఃప్రారంభించారు. గత కొన్ని రోజులుగా గ్రామానికి బస్సు రాకపోవడంతో గ్రామస్తులు ఈ విషయాన్ని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో పాటు ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే సహకారంతో ఆర్టీసీ అధికారులు నికాల్‌పూర్‌కు బస్సును పునఃప్రారంభించారు. బస్సును పునఃప్రారంభించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి, ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దూడ శేఖర్, ఉప సర్పంచ్ తక్కు శీను, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామ్ మందిర్ భూమిలో షెడ్డు, పిచ్చి మొక్కలు తొలగింపు

నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలోని రామాలయ మందిరానికి చెందిన భూమిలో కొందరు అక్రమంగా షెడ్డులు వేయడానికి ప్రయత్నించగా రామ్ మందిర్ చైర్మన్ హాజబాల్రాజ్ అధికారుల అనుమతితో వాటిని తొలగించి భూమిలో పిచ్చి మొక్కలను తొలగించారు. రామ్ మందిర్ చైర్మన్ హాజీ బాల్రాజ్ మాట్లాడుతూ రామ్ మందిర్‌కు సంబంధించిన భూమి సర్వే నంబర్ 1092, 1094లో 2 ఎకరాల 22గుంటల భూమి ఉండగా గతంలో రామ మందిరం చైర్మన్‌గా కొనసాగిన వారు అక్రమంగా కొందరికి ప్లాట్ల రూపేనా విక్రయించారని భూమిని కబ్జా చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టారని మిగతా ఖాళీ స్థలంలో అక్రమంగా కొందరు షెడ్డులు నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించగా జెసిపి ద్వారా తొలగించి భూమిలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి కబ్జాకు గురికాకుండా ఫెన్సింగ్ వేయనున్నట్లు చైర్మన్ హాజీ బాల్రాజ్ తెలిపారు. రామ్‌మందిర్ భూమిలో ఇండ్ల నిర్మాణం చేపట్టిన వారిపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీహరిరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటరావు దేశాయ్ ఉన్నారు.

మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో సర్పంచ్ బైండ్ల రాజు ఇంటింటికి మొక్కలను సోమవారం పంపిణీ చేశారు. వర్షాకాలం రావడంతో ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటుకోవాలని ఆయన సూచించారు. నర్సరీలో పెరిగిన మొక్కలను ప్రతి ఇంటికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆశ వర్కర్లకు, సీఏలకు ఆయన సూచించారు. కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు శంకర్, ఆశావర్కర్స్ స్రవంతి, సీఏలు సత్యవతి, వసంత, కారోబార్ బాబా, ఏలియా, దుర్గయ్య, రామాగౌడ్ తదితరులున్నారు.

ప్రయివేటు వ్యక్తులను పనులు పెట్టుకోవద్దు

- ఉమ్మడి జిల్లాల జేఏసీ కన్వీనర్ జంగం గంగాధర్ విజ్ఞప్తి

నవతెలంగాణ-ఎడపల్లి/సదాశివనగర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జీపీ కార్మికులు సమ్మెలో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించే వరకూ ప్రయివేటు వ్యక్తులను పెట్టుకోవద్దని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ ఉమ్మడి జిల్లాల జేఏసీ కన్వీనర్ జంగం గంగాధర్ ప్రజాప్రతినిధులను, అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కుర్నాపల్లి, మంగల్‌పహాడ్, వడ్డేపల్లి గ్రామాలలో ప్రైవేట్ వ్యక్తుల చేత మురికి కాలువల శుభ్రత పనులతో పాటు ఇతర పనులు చేయిస్తున్న సమాచారం తెలుసుకుని జీపీ కార్మికులు, అలాగే యూనియన్ కన్వీనర్ జంగం గంగాధర్ అడ్డుకున్నారు.

చెత్త ట్రాక్టర్‌ను అడ్డుకున్న కార్మికులు

సదాశివనగర్ : మండలంలోని చెత్త ట్రాక్టర్‌ను గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు ప్రైవేటు వ్యక్తులతో పారిశుధ్య పనులు చేసి చెత్త ట్రాక్టర్‌లో తీసుకెళుతుండగా పారిశుధ్య కార్మికులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.మల్లేష్, మండల అధ్యక్షుడు సాయిలు, మండల ఉపాధ్యక్షుడు బి.సాయిలు, కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


సదాశివనగర్ : ట్రాక్టర్‌ను అడ్డుకున్న కార్మికులు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేసిన కార్మికులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు కార్మికులు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, రూ.3000 గౌరవ వేతనం ఇస్తానన్న ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలని, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ముఖ్యమైన డిమాండ్లు కార్మికులకు నియమక పత్రాలు అందించి గుర్తింపు కార్డులు అందించాలని, కొత్త మెనూ ప్రకారం వంట చేయాలంటే కేరళ ప్రభుత్వం అందిస్తున్నట్టు ప్రభుత్వ మే వంట సరుకులు అందిచాలని అన్నారు. టెండర్లు ప్రకటించినందున వంట సరుకులతో పాటు గ్యాస్ సిలిండర్ వంట పాత్రలు, కోడిగుడ్లు, తదితర అవసరతమైనవి సమకూర్చాలని, కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సోఫియా, సాయిలు, సంగీతం, గంగవ్వ పాల్గొన్నారు.


వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్మికులు

చిన్న వర్షానికే చిత్తడి..

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రం నుంచి బస్సాపూర్ వెళ్లే ప్రధాన రహదారి చిన్నపాటి వర్షాలకే చెరువుని తలపిస్తుంది. రోడ్డు గుంతలుగా ఉండటంతో వర్షపు నీరు గుంతల్లోకి వచ్చి చేరింది. దీంతో వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు, నాయకులు మాత్రం అటువైపు చూడకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి గుండానే పాలిటెక్నిక్ కళాశాల, కస్తూర్బా పాఠశాలకు వెళ్లాల్సి ఉంటుంది. దీంతో విద్యార్థులు, అధ్యాపకులు, ఆయా గ్రామాలకు వెళ్లే బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే మార్గంలో జడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రయాణిస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డును బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


కోటగిరి నుంచి బస్సాపూర్ వెళ్లే ప్రధాన రహదారి దుస్థితి

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడించిన మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని ఎమ్మెల్యే షకీల్ క్యాంప్ కార్యాలయాన్ని సోమవారం ముట్టడించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్దకు వచ్చిన పోలీసులు కార్మికులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.


కార్మికులను అరెస్టు చేస్తున్న పోలీసులు

పాఠశాలలో బోనాల పండగ



నవతెలంగాణ-భీంగల్

పట్టణకేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలో సోమవారం బోనాల పండగను ఘనంగా జరుపుకున్నారు. శ్రీ సరస్వతి విద్యామందిర్ పాఠశాల ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులు బోనాలను ఎత్తుకొనగా, విద్యార్థులు పోతరాజు వేషాధారణతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి ముచ్కూర్ రోడ్డులో గల పోచమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గంగవిద్యానికేతన్ పాఠశాలలో కూడ బోనాల పండగను జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు రవీంధర్, ఏవో నర్సరెడ్డి ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామానికి చెందిన పొట్టెగోని నర్సవ్వకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 44వేల రూపాయల చెక్కును సోమవారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చిలివెరి దాస్, ఎంపీటీసి చింతల దాస్, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు శెట్టి బీరిష్ ల ఆధ్వర్యంలో అందజేశారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-బోధన్‌టౌన్

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జీ ఇసనపల్లి అశోక్, జిల్లా కో ఇంచార్జి శనిగరం మురళి కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం బోధన్ పట్టణంలోని రైస్‌మిల్ అసోసియేషన్ భవనంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆగస్టు రెండోవారంలో నిర్వహించబోయే మాదిగల విశ్వరూప మహాసభకు మాదిగ, మాదిగ ఉపకులాల లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్పీ సీనియర్ నాయకులు మానికొల్ల గంగాధర్, ఎమ్మార్పీఎస్ బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మీగారి భూమయ్య, కోఇన్చార్జ్ ఆకారం రమేష్, బోధన్ మండల ఇన్చార్జి పానుగంటి భరత్ కుమార్, పట్టణ అధ్యక్షులు తాడెం అబ్బన్న, శ్రీకాంత్, లక్ష్మణ్, రవి, బాలయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎస్ఐకి సన్మానం



ఎస్ఐను సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బోధన్

బోధన్ రూరల్ ఎస్ఐగా 27 నెలలు పాటు పనిచేసి విధి నిర్వహణలో ఉత్తమ ఎస్ఐ గా పేరు పొందిన బోధన్ రూరల్ ఎస్ఐ లోకం సందీప్ ను సోమవారం బోధన్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన సర్పంచ్ లు, యువకులు ఘనంగా సన్మానించారు. మండల టీఆర్ఎస్ కార్యదర్శి సుదర్శన్,మంధర్న ,తగ్గెల్లి, ఖాజాపూర్, ఫతేపూర్, కల్దుర్కి గ్రామాల సర్పంచ్ లు గంగాధర్, లక్ష్మీ, నాగయ్య, అమీర్, నానాపటేల్, కుమ్మన్ పల్లి సర్పంచ్ కోర్వ గంగాధర్, తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు గట్టు హరి కృష్ణ, తెరాస గ్రామ అధ్యక్షులు కుర్మే రాజు, సుభాష్ రెడ్డి,మజార్,గోగినేని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



రేవంత్‌రెడ్డితో నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థితిగతులు, కార్యకర్తల అభిప్రాయాలు, ఉద్దేశ్యాలు ఓపికతో విన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక విధానాలను రైతు వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఆయనను కలిసిన వారిలో నల్లమడుగు షరీఫ్‌తో పాటు ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని సాకలి మద్నూర్ లక్ష్మణ్ తండ్రి సాయిలు మృతి చెందడంతో ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో విషయం తెలుసుకున్న గాంధారి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంత్యక్రియలకు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో యంపిటిసి కామెల్లి బాల్‌రాజ్, లైని రమేశ్, యండి మదార్, సయ్యద్, బషీర్, గొల్లాడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ మాజీ చైర్మన్ నర్సింలు గౌడ్‌కు పరామర్శ



నర్సింలును పరామర్శిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని సలాబ త్పూర్ ఆంజనేయ స్వామి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయమవడంతో సలాబత్పూర్ సర్పంచ్ షేక్ గఫర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హైమద్ హుస్సేన్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండలాధ్యక్షులు మొహమ్మద్ పటేల్ కలిసి సోమవారం హండెకేలూర్ సందర్శించి ఆయనకు పరామర్శించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-రెంజల్

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్‌కుమార్, కర్నూ రవీందర్ స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని సాటాపూర్ సబ్ సెంటర్‌ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20 నుంచి ప్రారంభమయ్యే నులి పురుగుల నివారణ మాత్రలను ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీ బాలింతల విషయంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. పాడుబడిన టైర్లలో నీటిని నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు సిబ్బందికి సూచించారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-బోధన్

మండలంలోని ఖండ్‌గాం గ్రామానికి చెందిన జాదవ్ శంకర్ పటేల్‌కు సోమవారం సీఎం సహాయనిధి ద్వారా మంజూరయిన ఆర్థిక సహాయం చెక్కును నాయకులు సుదర్శన్, సంజీవ్ బాధితునికి అందించారు. వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ఆదేశాల మేరకు బాధితునికి 60 వేల రూపాయల చెక్కును అందించినట్లు తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే షకీల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పోడుభూమి పంచాయితీ



వివాదాన్ని పరిష్కరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని పోచారం విట్టల్‌వాడి, విట్టల్ వాడి తండాలో పోడు భూమి చిచ్చు సరిహద్దు పంచాయితీ గిరిజనుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని పోచారం విట్టల్వాడి విట్టల్ వాడి తండాలో జుక్కల్ ఫారెస్ట్ రేంజ్ కింద 354, 355 గల సర్వే నంబర్ పరిధిలో సుమారు 1300 ఎకరాల అటువైపుపై మైదానమైన ప్రాంతం ఉంది. ఇటీవల ప్రభుత్వం ఇందులో కొందరికి పోడు భూముల పట్టాలను పంపిణీ చేసింది. ఇక తమకు కూడా ప్రభుత్వం నుండి రానున్న రోజుల్లో పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న ఉద్దేశంతో ఆయా గ్రామ లకు చెందిన గిరిజనులు రాత్రి వేళలో ట్రాక్టర్లతోటి తమకున్న ప్రాంతాన్ని సరిహద్దులుగా నిర్ణయించుకొని దున్నేస్తున్నారు. సుమారు 1300 ఎకరాల భూమిని మూడు గ్రామాలకు చెందిన గిరిజనులు నాదంటే నాది అని దున్నేస్తున్నారు. గ్రామాల నడుమున అటవీ భూమి పంచాయతీ పోచారం విఠల్వాడి విట్టల్ వాడి తండాల్లో ఉన్న భూములను ఎవరికి వారే ఆయా గ్రామాల నడుమ తమ భూముల్లో ముళ్ళ కంపలతో సరిహద్దులు ఏర్పాటు చేసుకుంటున్నారు. మూడు గ్రామాల ప్రజలు వాదన చేసుకోవడంతో అక్కడ ఘర్షణ వాతావరణం ఏర్పడింది. మూడు గ్రామాల గిరిజనులు వాగ్వాదం చేసుకోవడంతో అక్కడ ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అటవీశాఖ సిబ్బంది వారిని అక్కడి నుండి పంపించారు. ఇట్టి భూమిపై ఎవరి అధికారం లేదని అట వీశాఖ పోలీస్ శాఖ గిరిజనులకు గట్టిగా హెచ్చరిం చడంతో కాస్త గొడవ సద్దుమణిగింది.

కాంగ్రెస్, బీజేపీకి ప్రజా సమస్యలు పట్టవు

- ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-ఆర్మూర్

కాంగ్రెస్, బీజేపీలకు తెలంగాణ రాష్ట్ర ప్రజల భావోద్రేకాలు పట్టవన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గిట్టవని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. నందిపేట్ మండలం వెల్మల్ గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చెందిన గోసంగి సంఘం సభ్యులు, సుర్బిర్యాల్ గ్రామానికి చెందిన సర్వసమాజ్ సభ్యులు, వీడీసీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తామంతా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు, సీఎం కేసీఆర్ పాలనకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. మండలంలోని అంకాపూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వారు గులాబీ తీర్థం పుచ్చు కున్నారు. తన సమక్షంలో చేరిన వారికి జీవన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్ ఎస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారికి తగిన గుర్తింపు కల్పిస్తామని, రెట్టింపు గౌరవం ఉంటుందని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పండిత్ పవన్, ఉప సర్పంచ్ మచ్చర్ల కిషోర్ రెడ్డి, ఎంపీ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న పలువురు

పాడె మోసిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి..

ఆలూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు బొప్పారం రమేష్ మాతృమూర్తి మృతి చెందగా అంత్యక్రియలు సోమవారం నిర్వహించారు . ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మల్లేష్ గౌడ్, మోత్కూరి లింగాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి 24న ఛలో కలెక్టరేట్

- బహుజన లెఫ్ట్ పార్టీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజా సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఈనెల 24న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు బిఎల్ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు సబ్బని లత జిల్లా కన్వీనర్ కె. మధు తెలిపారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఎల్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రజా సమస్యలపై రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని ఆరోపించారు.

ఉమ్మడి రాష్ట్రంలో నిరుపేదలు వేసుకున్న చిన్న చిన్న గుడిసెలకు ఇంత వరకు పట్టాలు మంజూరు చేయలేదన్నారు.డబుల్ బెడ్ రూం కోసం పేదలు ఉద్యమాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధోరణి పోర్టల్ పేరుతో భూములను లాక్కుంటున్నదని విమర్శించారు. బిసి సంక్షేమ పథకాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ లకు తగిన నిధులు మంజూరు చేసిన దాఖలాలు లేవన్నారు. దళిత బంధు, లక్ష రూపాయల బిసి లోన్ కేవలం ఎన్నికల జిమ్మిక్కులో భాగమేనని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో చిన్న చిన్న గుడిసెలు వేసుకొని జీవిస్తున్న ప్రజలకు పట్టాలు మంజూరు చేయాలని, గృహ లక్ష్మి దరఖాస్తులు స్వీకరించాలని, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, రేషన్ కార్డుల్లో తొలగించిన గల్ఫ్ వలస కార్మికుల పేర్లను వెంటనే పొందుపర్చాలి. కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి.బిసి కులాల కార్పొరేషన్ లకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు దండు జ్యోతి, బ్రాహ్మణపల్లి జగదీష్, ఆకుల సుజాత పాల్గొన్నారు.

అరెస్టు చేసిన కార్మికులను విడుదల చేయాలి

- మధ్యాహ్న భోజన కార్మికులను నెట్టేసిన సీఐ గోవర్ధన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అరెస్టు చేసిన మధ్యాహ్న భోజన కార్మికులను వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ల ముందు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన చేస్తూండగా వేల్పూర్‌లో మంత్రిని కలవడానికి వెళ్లిన ఏఐటీయూసీ నాయకులు రఘురాం, మధ్యాహ్న భోజన కార్మికులపై సిఐ గోవర్ధన్ రెడ్డి దురుసుగా ప్రవర్తించి కార్మికులను నెట్టివేశారని, మధ్యాహ్న భోజన కార్మికులపై దురుసుగా ప్రవర్తించిన సిఐ పై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బోధన్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముందు శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుండగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు విటల్ గౌడ్, కార్మికులను అరెస్ట్ చేశారని అన్నారు. విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని మధ్యాహ్న భోజన కార్మికులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరుతున్నామన్నారు. వెంటనే అరెస్టు చేసిన మధ్యాహ్న భోజన కార్మికులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు కే.రాజన్న, పి.రంజిత్ కుమార్, జనార్ధన్, సాయిలు, పి.హనుమాన్లు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి చూపిన పార్టీ.. టీడీపీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి తప్ప తెలంగాణలో మరి ఏ అభివృద్ధి జరగలేదని పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ అన్నారు. నిజామాబాద్ అర్బన్ లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం సోమవారం అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అర్బన్‌లోని 11, 12 డివిజన్లో స్థానిక మైనారిటీ నాయకులు ఫిరోజ్ పాల్గొని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడుతూ... పెయింటర్స్ కాలనీ, వెంగళరావు కాలనీలో ఉన్న ఇళ్ల స్థలాలు పేద ప్రజలకు తెలుగుదేశం పార్టీ హయాంలో అందించినవేనని అన్నారు. పేద ప్రజల కోసం ఆనాడు తెలుగుదేశం పార్టీ రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చిందని గుర్తు చేశారు. బంగారు తెలంగాణ చేస్తా అని చెప్పి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబ కబంధహస్తాల్లో బంధించాడని మండిపడ్డారు. ఇకనైనా తెలుగుదేశం పార్టీని ఇకనైనా ప్రజలు ఆదరించాలని అన్నారు. కార్యక్రమంలో కల్లేడ గంగాధర్, శంకర్ ముదిరాజ్, లవంగా రాజు, అశోక్, హరీష్, రవికుమార్ పాటిల్,అమీర్ ఖాన్, షేక్ నదిమ్, వసీం,అధిల్, అఫ్రోజ్, శోహబ్, గౌజ్, జుబైర్, తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ప్రాంతంలో లక్ష ఎకరాలకు నీరివ్వండి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రైతుల పక్షాన పోరాటం చేస్తానని మాయమాటలు చెప్పిన బాజిరెడ్డి గోవర్ధన్ వెంటనే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని, నిజామాబాద్ రూరల్ ప్రాంతానికి లక్ష ఎకరాలకు పైప్లైన్ ద్వారా నీరు ఇచ్చిన తర్వాతనే ఇతర నియోజకవర్గాలకు నీళ్లు విడుదల చేయాలని నిజామాబాద్ రూరల్ బిజెపి ఇన్చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దినేష్ కులచారి అన్నారు.సోమవారం డిచ్ పల్లి మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామంలోని పంప్‌హౌస్‌ను బిజెపి ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం జక్రన్‌పల్లిలో మంత్రి ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పంప్ హౌస్‌తో పైప్ లైన్ ద్వారా రైతులకు మూడు ఎకరాలకు నీళ్లు అందిస్తున్నామని చెప్పి కాలేశ్వరం నీళ్లు విడుదల చేస్తున్నామని మండలం లోని చింతలూరు గ్రామంలో ప్రారంభించారని తెలిపారు. కాలేశ్వరం --నీళ్ల పేరు మీద-- పంట పొలాలకు పైప్ లైన్ ల ద్వారా లక్ష ముప్పై వేల ఎకరాలకు నిజామాబాద్ రూరల్‌లో నీళ్లు ఇస్తా అని చెప్పారని, అలా ఇవ్వకుంటే ఆరు నెలల్లోనే రాజీనామా చేసి ప్రజల, రైతుల పక్షాన పోరాటం చేస్తానని మాయమాటలు చెప్పిన బాజిరెడ్డి గోవర్ధన్ వెంటనే రైతులకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని దినేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిచ్ పల్లి ఎంపీపీ ,బిజెపి నిజామాబాద్ పార్లమెంటు కన్వీనర్ గద్దె భూమన్న, అసెంబ్లీ కన్వీనర్ పద్మా రెడ్డి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు కేపీ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, మోర్చాల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంచిన వేతనాల జీవోను విడుదల చేయాలి

నవతెలంగాణ-ఆర్మూర్

గత సంవత్సరం మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాల జీవోను విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన మూడువేల రూపాయల జీవోను తక్షణమే అమలు చేయాలని ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఆరేపల్లి సాయిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారంతో ఏడో రోజుకు చేరుకున్న సందర్భంగా పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు.

సీఐపై తీరుకు నిరసనగా రాస్తారోకో

పెంచిన జీతాల జీఓ విడుదల చేయాలని చేపట్టిన సమ్మెలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులు వేల్పూరు మండల కేంద్రంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించేందుకు వెళ్లారన్నారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ నాయకులు రఘురాం నాయక్‌పై మధ్యాహ్న భోజన కార్మికులపై దురుసుగా ప్రవర్తించిన రూరల్ సీఐపై తగు చర్యలు తీసుకోవాలని పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బండారి గంగాధర్.లక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన వివాహిత మృతి



నవతెలంగాణ-మోపాల్

ఆత్మహత్యాయత్నం చేసిన మండలంలోని సిర్పూర్ చెందిన వివాహిత మృతిచెందింది. స్థానికుల కథనం ప్రకారం.. దీపిక(25) ప్రేమ వివాహం చేసుకుంది . కుటుంబ కలహాల వల్ల కొన్ని రోజుల నుండి తమ తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. వెంటనే గమనించిన తల్లిదండ్రులు జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అత్తవారింటి గొడవల కారణంగా జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుందని స్థానికులు అంటున్నారు. ఈ విషయమై ఎస్సై మహేష్‌ను వివరణ కోరగా న్యూస్ పేపర్‌లో ఆత్మహత్యకు పాల్పడిందని వచ్చిందని, కానీ తమకు సమాచారం అందలేదని ఎస్ఐ చెప్పడం గమనార్హం.

కప్పలవాగు వద్ద జనాల సందడి

నవతెలంగాణ-భీంగల్

21 ప్యాకేజీ ద్వారా కప్పల వాగులోకి కాళేశ్వరం నీటిని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విడుదల చేయడంతో చెక్ డ్యాంలు పూర్తి నీటితో నిండిపోవడంతో సోమవారం వాటివద్ద జనాలు సందడి చేశారు. చెక్ డ్యాం పూర్తి నిండడంతో సెల్ఫీలు, ఫోటోలు తీసుకునేందుకు జనాలు పోటీపడ్డారు. వర్షాకాలం ఆరంభం నుంచి పూర్తిస్థాయిలో వర్షాలు లేకపోవడంతో పరిసర ప్రాంతాలలో బోర్లలో నీటిమట్ట తగ్గిపోవడం కాళేశ్వరం నీరు వచ్చిచేరడంతో రైతులు మురిసిపోయారు. ఈసందర్భంగా పలువురు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకుల నియామకం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా మందుల పోశెట్టి, అబ్దుల్ ఫయీమ్, బట్టు శంకర్, మీసాల రవి, ప్రధాన కార్యదర్శులుగా కర్ణం గంగాధర్, ఉస్మాన్, చిలువెరీ శ్రీకాంత్, షైక్ పాషా, రవిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు. పెద్ద పోశెట్టి, బండ ప్రసాద్, బాబు, దామేర రవిను నియమించారు. సోమవారం పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, మీర్ మాజీద్, జిమ్మి రవి, అజ్జు లు నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు కోలా వెంకటేష్ సాయిబాబ గౌడ్ మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న వారికి సరియైన గుర్తింపు ఇచ్చిందని, అందరు పార్టీ బలోపేతం కొరకు కలిసి కట్టుగా పని చేయలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు విస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీలో చేరటానికి చాలా మంది వస్తున్నారని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కార్యక్రమంలో నాయకులు హబీబ్, బాలకిషన్, మెహబూబ్, మల్కన్న,భగత్, శ్రీనివాస్, దినేష్, కిషోర్, అఖిల్ యూత్ కాంగ్రెస్ నాయకులు సల్మాన్, అఫ్రోజ్, విజయ్, సోహైల్, వాసి, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూపం-3 మహాసభను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మాదిగల ఉపకులాల విశ్వరూపం-3 బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఈశనపెల్లి అశోక్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగారపు మురళీకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రం లో గల ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్‌లో సమావేశం ఏర్పాటుచేశారు. తలపాక సుమన్ మాదిగ, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఈశనపెల్లి అశోక్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగరపు మురళీకృష్ణ మాదిగ హాజరై మాట్లాడారు. రాజ్యాంగంలో డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ పొందుపపర్చిన రిజర్వేషన్లు జనాభా ధమాషా ప్రకారం అందించాలని లిఖించారని తెలిపారు. వచ్చే నెల ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్ నగరంలో నిర్వహించనున్న మాదిగల విశ్వరూపం-3 బహిరంగ సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. వచ్చే వర్షకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని కోరారు, మాట తప్పితే మాదిగల అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమం లో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మానేకోళ్ల గంగాధర్ మాదిగ, సరికేల పోశెట్టి మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు షేక్ కాధీర్, షేక్ రఫి, సూర్య అశోక్(బీసీ), ఓమల శ్రీనివాస్ మాదిగ, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

- నల్లగుట్ట తండా సర్పంచ్ మోహన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలో నూతనంగా ఏర్పడ్డ ఆరు తండా గ్రామపంచాయతీలకు కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను నల్లగుట్ట తండా సర్పంచ్ మోహన్ కోరారు. ఈ సందర్భంగా నల్లగుట్ట తండా సర్పంచ్ మాట్లాడుతూ మండలంలో వేరే కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు చేసినట్టే మా తండా గ్రామపంచాయతీలో కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు చేయాలని పలుమార్లు ఎమ్మెల్యే కి విన్నవించామని తెలిపారు. తండా పంచాయతీలలో కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

పేదలకు వరంగా సీఎం ఆర్ఎఫ్

- జెడ్పీటిసి బాజిరెడ్డి జగన్ మోహన్

నవతెలంగాణ-ధర్పల్లి

కేసీఆర్ ప్రభుత్వంలో సీఎం ఆర్ఎఫ్ రాష్ట్రంలోని పేద ప్రజలకు వరంగా మారిందని జెడ్పీటిసి బాజిరెడ్డి జగన్ మోహన్ అన్నారు. సోమవారం ఆయన రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని సీతాయిపేట, దుబ్బాక, ఎస్సి తండా, దమ్మన్నపేట, మైలారం, రామడుగు గ్రామాలకు చెందిన వారికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, సర్పంచులు లొక్కిడి రాములు, వెంకటేష్, శేఖర్, కర్రోళ్ల రమేష్, పెండ గంగాధర్, గుగులోత్ స్వామి, శంకర్ నాయక్‌పాల్గొన్నారు.